# UNIT-3
# అభివృద్ధి - ప్రణాళికలు (Development and Planning)

## 1. ఆర్థికవృద్ధి - ఆర్థికాభివృద్ధి - సుస్థిరాభివృద్ధి

**ఆర్థికవృద్ధి -ఆర్థికాభివృద్ధి :**

❖ ఆర్థికవృద్ధి దీర్ఘకాలంలో వాస్తవిక సమిష్టి ఉత్పత్తి క్రమంగా పెరిగితే దానిని ఆర్థికవృద్ధి అంటారు. ఇదే ఒక దేశంలోని స్థూల దేశీయ ఉత్పత్తి (GDP) లోని పెరుగుదలను తెలుపును. అంటే దేశంలోని వస్తుసేవల ఉత్పత్తిలో స్థిరమైన పెరుగుదల లేదా తలసరి ఉత్పత్తిలో పెరుగుదలను ఆర్థికవృద్ధి అంటారు.

❖ ఆర్థికవృద్ధి, వ్యాపార చక్రాల ప్రభావం వల్ల కాకుండా, జనాభా పెరుగుదలకన్నా ఎక్కువగా, ధరల ప్రభావం లేకుండా స్థిర ధరల్లో వాస్తవిక జాతీయాదాయంలో పెరుగుదలను ఆర్థికవృద్ధి అంటారు.

| ఆర్థికవృద్ధి సూచికలు | ఆర్థికవృద్ధి - నిర్ణయాంశాలు |
|---|---|
| 1. నామమాత్రపు తలసరి ఆదాయం | 1. శ్రామిక శక్తి, నైపుణ్యం, సమర్థత, పరిమాణం |
| 2. నామమాత్రపు స్థూల దేశీయ ఉత్పత్తి | 2. భూమి, సహజ వనరుల లభ్యత |
| 3. వాస్తవ తలసరి ఆదాయం | 3. మూలధన కల్పన |
| 4. వాస్తవ స్థూల దేశీయ ఉత్పత్తి | 4. సాంకేతిక పరిజ్ఞానం |
| 5. తలసరి వినియోగ వ్యయం | 5. ఉద్యమిత్వ నైపుణ్యాలు |
| | 6. నవకల్పనలు |

**ఆర్థికాభివృద్ధి :**

❖ ఆర్థికాభివృద్ధి, ఆర్థికవృద్ధికంటే విస్తృతం అయిన భావన. ఇది ఒక దేశంలో వచ్చే సాంఘిక, ఆర్థిక, వ్యవస్థాపూర్వక, ప్రగతిశీల గుణాత్మక మార్పులను ఆర్థికాభివృద్ధి అంటారు.

నిర్వచనాలు :

1. అధిక ఉత్పత్తి, దానికి దోహదం చేయు సాంకేతిక, సంస్థాగత మార్పులు **- సి. కిండల్ బర్గర్**
2. దీర్ఘకాలంలో వాస్తవిక తలసరి ఆదాయంలో పెరుగుదల **- మేయర్**
3. ఆర్థిక శ్రేయస్సులో పెరుగుదల - కొలిన్‌క్లార్క్
4. మనిషి సామాజిక జీవనంలో మార్పు **- UNO నిపుణుల కమిటీ**

**ఆర్థికాభివృద్ధి ముఖ్య లక్షణాలు**

1. ఇది ఒక చలన ప్రక్రియ
2. దీర్ఘకాలం భావన
3. వాస్తవిక తలసరి ఆదాయంతో కొలుస్తారు
4. ఆర్థికవృద్ధిని వ్యవస్థా మార్పులు తెలుపును
5. సంపద సమాన పంపిణీని తెలుపును
6. ప్రజా జీవన ప్రమాణస్థాయి పెంచును.

**ఆర్థికవృద్ధి - ఆర్థికాభివృద్ధి తేడాలు .**

| ఆర్థికవృద్ధి | ఆర్థికాభివృద్ధి |
|---|---|
| 1. వాస్తవిక తలసరి ఉత్పత్తిలో పెరుగుదల | 1. ఆర్థికవృద్ధి, సాంఘిక, ఆర్థిక, వ్యవస్థామార్పులు |
| 2. ఇది ఏక ముఖం అయినది | 2. బహుముఖం |
| 3. అభివృద్ధి చెందిన దేశాల భావన | 3. అభివృద్ధి చెందుతున్న దేశాల భావన |
| 4. పరిమాణాత్మక మార్పులు తెలుపును | 4. గుణాత్మక మార్పులు |
| 5. వస్తుసేవల అధిక ఉత్పత్తి | 5. సంస్థాగత, వ్యవస్థామార్పులు |
| 6. ప్రభుత్వ జోక్యం అవసరం లేదు | 6. జోక్యం అవసరం లేదు |
| 7. కొలవటం / లెక్కించుట సాధ్యం | 7. లెక్కించుట సాధ్యం కాదు |
| 8. సంస్థాగత మార్పులు పరిగణించదు | 8. పరిగణించును |
| 9. సంకుచిత భావన | 9. విస్తృతభావన |
| 10. ఆదాయ, సంపద పంపిణీ తెలపదు. | 10. ఆదాయ సమాన పంపిణి తెలుపును |
| 11. కిండల్ బర్గర్ ప్రకారం వ్యక్తి శారీరక పెరుగుదలలో ఆర్థికవృద్ధిని పోల్చెను. | 11. వ్యక్తి, శారీరక, మానసిక పెరుగుదలతో పోల్చవచ్చు. |

Scanned by TapScanner

**ఆర్థికాభివృద్ధి ప్రభావితం చేయు కారకాలు:**

ఆర్థికాభివృద్ధిని ఈ క్రింది అంశాలు ప్రభావితం చేస్తాయి. అవి :

I. సహజ వనరులు, భూమి

II. ఆర్థికాంశాలు

ఎ) మూలధన కల్పన

బి) విక్రయం కాగల మిగులు

సి) అంతర్జాతీయ వ్యాపారం

III. ఆర్థికేతర అంశాలు.

ఎ) మానవ వనరులు బి) సాంకేతిక ప్రగతి

సి) రాజకీయ స్వాతంత్ర్యం డి) సామాజిక వ్యవస్థ ఇ) అవినీతి

ఎఫ్) అభివృద్ధి చెందాలనే కోరిక (రిచర్డ్ టి.గిల్)

**ఆర్థికాభివృద్ధి సూచికలు :**

1. అక్షరాస్యతస్థాయి పెరుగుదల
2. అల్ప జనాభా వృద్ధిరేటు
3. ఆదాయ అసమానతలు తగ్గుట
4. సేవారంగ ప్రాధాన్యత పెరుగుట.

⇨ ఆధునిక ఆర్థికాభివృద్ధిని (Modern Economic Development) ను **కుజ్‌నెట్స్** రచించెను.

**వృద్ధి, పంపిణీ మరియు సంక్షేమం :**

**Growth, Distribution & Welfare**

❖ పిగూ ప్రకారం జాతీయాదాయం పెరిగితే (ఆర్థికవృద్ధి) సంక్షేమం పెరుగును. కాని ప్రతిసారి ఇది సంక్షేమంకు దోహదపడకపోవచ్చు. దీనికి ఈక్రింది కారణాలు ఉన్నాయి. అవి:

1. ధరల పెరుగుదల
2. అధిక శ్రామిక పని గంటలు
3. జనాభా పెరుగుదల
4. ఆదాయ పంపిణీ అసమానతలు
5. అనుత్పాదక వ్యయం పెరుగుదల

**అమర్త్యాసేన్ సంక్షేమ సూచిక :**

❖ ఆర్థిక సంక్షేమాన్ని అమర్త్యాసేన్ జాతీయాదాయం, పంపిణీకి గల సంబంధంలో కొలిచెను. దీన్ని ఈ సమీకరణం తెలుపును.

$$W=\mu(1-G)$$

❖ W = సంక్షేమం, $\mu$ = తలసరి ఆదాయం, G = ఆదాయ అసమానతల సూచి.

❖ G లో తగ్గుదల వల్ల $\mu$ పెరిగితే W పెరుగునని తెలుపుతుంది.


**సుస్థిరాభివృద్ధి / కొనసాగించే అభివృద్ధి**

**(Sustainable Development)**

❖ ప్రపంచ పర్యావరణ అభివృద్ధి కమీషన్ "Our common future" అనే సమావేశంలో ఈ పదం మొదటగా వాడినారు.

❖ బ్రట్‌లాండ్ కమీషన్ (1987) ప్రకారం "భవిష్యత్ తరాల సంక్షేమం దెబ్బతినకుండా ప్రస్తుత తరం సంపూర్ణ అవసరాలు తీర్చుటయే సుస్థిరాభివృద్ధి" అంటారు.

❖ దీనిలో పర్యావరణ వనరులు, పునరావృతం కాని వనరుల సంరక్షణాంశాలు ఉంటాయి. అంటే పర్యావరణం, సమాజం, ఆర్థికవ్యవస్థ మధ్య సమతుల్యం సాధిస్తూ వృద్ధిని కొనసాగించుటయే సుస్థిరాభివృద్ధి. దీన్ని ఈక్రింది విధంగా తెలుపవచ్చు.




**సుస్థిరాభివృద్ధి - విధానాలు / సాధనాలు**

1. పేదరికం తగ్గించుట
2. సబ్సిడీల తొలగింపు
3. మేధోసంపత్తి హక్కుల విస్తరణ
4. మార్కెట్ ఆధారిత వ్యూహాలు
5. క్రమబద్ధీకరణ విధానాలు
6. ఆర్థిక ప్రోత్సాహకాలు
7. ప్రజా భాగస్వామ్యం పర్యావరణంలో పెంచుట

❖ భారతదేశంకు చెందిన గ్రీన్ నేషనల్ అకౌంటింగ్‌పై 2013 ఏప్రిల్ 5న న్యూఢిల్లీలో అంతర్జాతీయ వర్క్‌షాప్ జరిగింది. దీనిలో సుస్థిరాభివృద్ధి సాధనకు భారత్ తీసుకుంటున్న చర్యలను భారత ప్రధాని మన్మోహన్ సింగ్ వివరించారు. భారత్‌ను హరిత ఆర్థిక వ్యవస్థగా (Green Economy) మార్చుటకు అనేక వ్యూహాలు అమలు చేసిందని తెలిపారు. ముఖ్యంగా

1. బొగ్గుపై సుంకం విధించే జాతీయ సురక్షిత ఇంధన నిధిని ఏర్పాటు చేయటం

2. ప్రత్యామ్నాయ అటవీకరణ నిధి (Compensatory Afforestation Fund) ఏర్పాటు చేయటం. 3) 2006 జాతీయ పర్యావరణ విధానంను వివరించి 2005 స్థాయితో పోలిస్తే 2020 లోగా ఉద్గారాల తీవ్రత 20-25% తగ్గింపు లక్ష్యం అని పేర్కొన్నారు.

⇨ ఈ సమావేశంలో కెంబ్రిడ్జ్ ప్రొఫెసర్ సర్ పార్థదాస్ గుప్తా నేతృత్వంలో రూపొందించిన "Green National Accounts in India - A frame work" అనే నివేదికను ప్రధాని ఆవిష్కరించారు.



Scanned by TapScanner

**2. సంస్థల ప్రాధాన్యత - ప్రభుత్వం, మార్కెట్లు**

❖ ఆర్థికాభివృద్ధికి ప్రధానంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగం ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. ఈ రెండు రంగాల కలయిక మిశ్రమ వ్యవస్థగా చెప్పవచ్చు. ఈ రెండు రంగాల సమ్మేళనమే ఆర్థికాభివృద్ధికి దోహదం చేయును.

ఈ వ్యవస్థలో ప్రభుత్వ రంగం - విధులు / ప్రాధాన్యత

1. నియమ నిబంధనల తయారి, సక్రమ అమలు
2. ధరల విధానం క్రమబద్ధం చేయుట
3. ఆదాయ పున:పంపిణీ చేయటం
4. ఆర్థికవ్యవస్థ స్థిరాభివృద్ధికి దోహదం చేయుట
5. అవస్థాపన, మౌళిక సదుపాయాల కల్పన
6. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల వద్ధి
7. సాంఘిక సంక్షేమం, జీవనప్రమాణ పెంపుదల
8. అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన
9. పాలనా పరమైన మార్పులు తేవటం
10. ప్రజాసేవలు అందించుట
11. వనరుల కేటాయింపు - అమలు
12. ద్రవ్యకోశ విధానాల అమలు
13. పెట్టుబడుల క్రమబద్ధీకరణ
14. సంపూర్ణ ఉద్యోగిత సాధన

**మార్కెట్లు :**


❖ సమాజం / ప్రైవేటు రంగంకు ఆర్థిక వ్యవస్థలో స్వేచ్ఛను కలిగి పరిమిత నియంత్రణ కలిగి ఉండే విధానంను మార్కెట్లు / మార్కెట్ ఆధారిత వ్యవస్థ / లెసాఫేర్ / పెట్టుబడి విధానం, స్వేచ్ఛా మార్కెట్ ఆర్థిక వ్యవస్థ అని అంటారు. దీనిలో ప్రభుత్వం పాత్ర చాలా తక్కువ స్థాయిలో ఉంటుంది. అంటే ఆర్థిక వ్యవస్థలో పరిమిత జోక్యం ఉండి కేవలం పన్ను విధింపు, ధరల క్రమబద్ధీకరణ విధులు ప్రభుత్వం నిర్వహించి మిగిలిన వ్యవస్థను మార్కెట్ శక్తులైన డిమాండ్, సప్లైలకు స్వేచ్ఛగా నిర్వహించే వ్యవస్థను మార్కెట్ వ్యవస్థ అంటారు.


**మార్కెట్ వ్యవస్థ లక్షణాలు :**

1. ఆస్తి హక్కు ఉండుట
2. సంస్థలకు ఎంపిక స్వేచ్ఛ
3. పోటి
4. ధరల వ్యవస్థపై నమ్మకం
5. ప్రభుత్వ పరిమిత పాత్ర

**3. శాశ్వత అల్పాభివద్ధి - పేదరికం విష వలయాలు - చక్రీయ కారణాలు Preparation of Under Development - Vicious Circle of Poverty, Circular causation :**

❖ ఒక దేశం పేద దేశంగా ఉండుటకు ప్రధాన కారణం ఆ దేశం పేద దేశంగా ఉండుటయే అని, ఆ దేశంలోని పేదరిక కారణ శక్తులు ఒకదానిపై మరొకటి కారణం అయి ఆ దేశాన్ని పేదరికంలో ఉంచేలా చేస్తాయని పేదరికం విషవలయాల చక్రీయ ప్రవాహం తెలుపును. ఇది "ఒక దేశం పేదరికంకు కారణం ఆ దేశం పేదరికంలో ఉండటమే" అని తెలుపుతుంది. పేదరికం విషవలయాలు ఈక్రింది పటంలో తెలుసుకోవచ్చు.




❖ పై విధంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు (UDC) పేదరికం విషవలయాలకు కారణం ముందుగా తక్కువ ఉత్పత్తికి కారణం తక్కువ పెట్టుబడులు, ఆర్థిక వెనుకబాటుతనం, మార్కెట్ అసంపూర్ణతలు కారణం. దీన్ని డిమాండ్, సప్లయిల ఆధారంగా చెప్పవచ్చు.

**1. డిమాండ్ వైపు విష వలయాలు**

❖ తక్కువ ఆదాయాలు కలిగి ఉండుట అనేది, డిమాండ్, పెట్టుబడులు, మూలధనం కొరత, ఉత్పత్తిలో తగ్గుదలలకు దారి తీయును.


**2. సప్లయివైపు విషయాలు**

❖ అల్ప ఉత్పత్తి అనేది తక్కువ ఆదాయం కలిగి ఉండుటను తెలుపును. తక్కువ ఆదాయం అనేది పొదుపులు, పెట్టుబడులు, మూలధనం తిరిగి ఉత్పత్తి తగ్గి ఆదాయాలు తగ్గుదలలకు దోహదం చేస్తాయని తెలుపును.

**3. అల్పాభివృద్ధి మానవ సహజ వనరులు**

Scanned by TapScanner

❖ ఇది పేదరికం విషవలయం కప్పి ఉంచే మూడవ చక్రం. సహజవనరుల వృద్ధి, ప్రజాసామర్థ్యం / ఉత్పాదక శక్తిపై ఆధారపడుతుంది. ప్రజలు నిరక్షరాస్యులైతే అల్ప సహజవనరుల వినియోగం, వెనుకబాటుతనం, విజ్ఞానం, ఉద్యమిత్వ నైపుణ్యాలు తక్కువగా ఉంటడం మొదలైన కారణాలు సహజవనరుల అల్ప వినియోగానికి దారి తీయును. ఇది తిరిగి ప్రజల వెనుకబాటుతనానికి, అల్ప సహజవనరుల వినియోగానికి దారి తీసి, ఒకటి మరోదానికి కారణం అవుతుందని ఈక్రింది దానితో తెలుసుకోవచ్చు.




## సమూనా ప్రశ్నలు

**1. ఆర్థిక వృద్ధి అనేది**
1) వాస్తవిక సమిష్టి వ్యయ పెరుగుదల
2) వాస్తవిక సమిష్టి ఉత్పత్తి పెరుగుదల
3) వాస్తవిక సమిష్టి పొదుపు పెరుగుదల
4) వాస్తవిక సమిష్టి పెట్టుబడుల పెరుగుదల

**2. "ఆర్థిక శ్రేయస్సులో పెరుగుదల ఆర్థికాభివృద్ధి" అన్నది**
1) తొడారో 2) క్లార్క్
3) కిండల్‌బర్గర్ 4) UNO

**3. ఆర్థిక వృద్ధి నిర్ణయించు అంశం**
1) మూలధనం 2) శ్రామికులు
3) ఉద్యమిత్వం 4) పైవన్నీ

**4. ఆర్థికాభివృద్ధిని ప్రభావితం చేయు ఆర్థికేతర కారకం**
1) మూలదన కల్పన 2) విక్రయం కాగల మిగులు
3) అంతర్జాతీయ వ్యాపారం
4) మానవ వనరులు

**5. ఆర్థికాభివృద్ధి సూచిక కానిది**
1) అక్షరాస్యత 2) అల్ప జనాభా
3) ఆదాయ సమానత
4) ఆదాయ అసమానతలు పెరుగుట

**6. "ఆధునిక ఆర్థిక వృద్ధి" ని తెలిపింది**
1) కుజ్నెట్స్ 2) మేయర్
3) శామ్యూల్ సన్ 4) హరడ్

**7. "సుస్థిరాభివృద్ధి" భావన తెలిపిన కమీషన్**
1) బ్రట్‌లాండ్ కమీషన్ 2) హెరాల్డ్ కమీషన్
3) శ్యాంసన్ కమీషన్ 4) వెస్ట్‌లాండ కమీషన్

**8. సుస్థిరాభివృద్ధి సాధనం కానిది**
1) పేదరికం తగ్గింపు 2) మార్కెట్ ఆధారిత వ్యూహాలు
3) ఆర్థిక ప్రోత్సాహకాలు 4) సబ్సిడీల పెంపు

**9. మార్కెట్ వ్యవస్థ లక్షణం**
1) ఆస్తిహక్కు 2) పోటీ
3) ఎంపికస్వేచ్ఛ 4) పైవన్నీ

**10. పేదరికం విషవలయాల్లో లేని అంశం**
1) అల్ప ఉత్పత్తి 2) అల్ప ఆదాయం
3) అల్పడిమాండ్ 4) అధిక మూలధనం

**11. అల్పాభివృద్ధి దేశాల లక్షణం కానిది**
1) వ్యవసాయ ప్రాధాన్యత
2) వనరుల అల్ప వినియోగం
3) ముడి సరుకుల ఎగుమతులు
4) అధిక మూలధనం

**12. y దే GNP ని తెలిపేది?**
1) $\frac{\text{మార్కెట్ ధరల GNP}}{\text{ప్రస్తుత సం॥ ధరల సూచి}} \times 100$
2) ప్రస్తుత ఆదాయం
3) జాతీయ ఆదాయం x మార్కెట్ ధరల GNP
4) జాతీయాదాయం x జనాభా

**13. నికర ఆర్థిక సంక్షేమ భావన**
1) శామ్యూల్‌సన్ 2) హెగిన్
3) నర్ధవుస్ 4) టాబిన్

**14. PQLI ని అభివృద్ధి చేసింది**
1) డేవిడ్ మోరిస్ 2) టాబిన్
3) UNDP 4) ఏదీకాదు

**15. హరడ్ వృద్ధి రేటు తెలిపేది**
1) S / COR 2) COR / S
3) COR + S 4) COR x S

**16. బిగ్‌పుష్ సిద్ధాంతం**
1) రోడాన్ 2) షుంపిటర్
3) మాల్థస్ 4) సింగర్



Scanned by TapScanner

**17.** మిర్డాల్ ప్రకారం "ఆర్థికాభివృద్ధి" ఎప్పుడు జరుగును అంటే

1) జనాభా > అభివృద్ధి

2) జనాభా పెరుగుదల < మూలధన తగ్గుదల

3) వెనుకబాటు ప్రభావాలు < విస్తరణ ప్రభావాలు

4) వెనుకబాటు ప్రభావాలు > విస్తరణ ప్రభావాలు

**18.** శ్రమ సాంద్రత పద్ధతి ప్రాధాన్యత కానిది.

1) అనుకూల ఆదాయ పంపిణీ

2) ద్రవ్యోల్బణం నివారణ 3) విదేశీ మారకం ఆదా

4) మూలధన సంచయనంకు తోడ్పడును

**19.** "సముచిత సాంకేతిక పరిజ్ఞానం" (Appropriate Technology) దీనికి ప్రాధాన్యత ఇస్తుంది.

1) శ్రమ సాంద్రత పద్ధతి 2) మూలధన సాంద్రత పద్ధతి

3) శ్రమ, మూలధన సాంద్రత పద్ధతులు

4) ఏదీకాదు

**20.** సాంఘిక ఉపాంత ఉత్పాదక సూత్రంను తెలిపింది.

1) బుకానన్ 2) చెనరీ

3) గాలెన్సన్ 4) ఎక్‌స్టెయిన్

**21.** "ద్వి అంతర నమూనా" ప్రకారం వీటిలో అంతరాలు ఉంటాయి.

1) పొదుపులు 2) విదేశీమారకం

3) 1 & 2 4) ఏదీకాదు

**22.** ప్రపంచీకరణ అంశం కానిది.

1) వ్యాపారంలో స్వేచ్ఛలేమి 2) అవస్థాపన

3) శ్రామిక సంపూర్ణ గమన శీలత 4) పోటీ తత్వం

**23.** ఈక్రింది వానిలో ద్రవ్య విధానంలోని అంశం కానిది.

1) రెపో (REPO RATE) 2) SLR

3) CRR 4) పన్నులు

**24.** HDI-2013 ప్రకారం భారత సూచి విలువ.

1) 0.555 2) 0.554

3) 0.545 4) 0.565

**25.** HDI-2013 లో భారత స్థానం.

1) 136 2) 140

3) 134 4) 132

**26.** పునఃపెట్టుబడి రేటు భావన.

1) లెబేన్‌స్టెయిన్ 2) గాలెన్సన్

3) 1 & 2 4) మార్షల్

**27.** కాలశ్రేణి కేటాయింపుల ప్రకారం పెట్టుబడులు ఈ రంగంపై చేయాలి.

1) వినియోగ వస్తుత్పత్తి 2) శ్రామిక రంగం

3) మూలధన రంగం 4) ఏదీకాదు

**28.** విదేశీ సహాయం (AID) రూపం కానిది.

1) వర్తకం 2) సాంకేతిక సహాయం

3) గ్రాంట్లు 4) స్వేచ్ఛ శ్రామిక వలస

**29.** ప్రపంచీకరణ కొలమానం.

1) వస్తు సేవల వ్యాపారంలో స్వేచ్ఛ

2) మూలధన ప్రవాహ స్వేచ్ఛ

3) శ్రామిక గమనశీలతలో స్వేచ్ఛ

4) పైవన్నీ

**Answers :**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 2 | 3) 4 | 4) 4 | 5) 4 |
| 6) 1 | 7) 1 | 8) 4 | 9) 4 | 10) 4 |
| 11) 4 | 12) 1 | 13) 1 | 14) 1 | 15) 1 |
| 16) 1 | 17) 3 | 18) 4 | 19) 3 | 20) 2 |
| 21) 3 | 22) 1 | 23) 4 | 24) 2 | 25) 1 |
| 26) 3 | 27) 1 | 28) 4 | 29) 4 | |



Scanned by TapScanner

## 4. అల్పాభివృద్ధి - సంస్థాగత అంశాలు

### (Structural view of a Under Development)

❖ అభివృద్ధి అర్థశాస్త్రంలో అభివృద్ధి చెందుతున్న, అల్పాదాయ వెనుకబడిన దేశాలను అల్పాభివృద్ధి దేశాలు లేదా తృతీయ ప్రపంచ దేశాలు అంటారు.

అల్పాభివృద్ధి దేశం నిర్వచనాలు

1. ఐరాస నిపుణుల బృందం : అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, పశ్చిమ ఐరోపా దేశాల వాస్తవ తలసరి ఆదాయం కంటే తక్కువ ఆదాయం కల దేశాలు.
2. సింగర్ : అల్పాభివృద్ధి దేశాలను వర్ణించుట కష్టం కాని చూడగానే గుర్తించవచ్చని వీటిని "జిరాఫీ"తో పోల్చి వర్ణించెను.
3. రాగ్నర్ నర్క్స్ : అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినపుడు ఏ దేశాలు అయితే సహజవనరుల కన్నా తక్కువ మూలధనం ఉన్న దేశాలు అల్పాభివృద్ధి దేశాలు.
4. ప్రణాళికా సంఘం : ఉపయోగించని లేదా తక్కువ ఉపయోగించిన మానవ వనరులు, ఉపయోగించని సహజ వనరులు కలిగి ఉండే దేశాలు.
5. ప్రపంచ బ్యాంక్ నిర్వచనం : ప్రపంచ బ్యాంకు ప్రపంచ అభివృద్ధి నివేదికలో ప్రపంచ దేశాలను తలసరి స్థూల జాతీయ ఉత్పత్తి / ఆదాయం (GNP/GNI) ఆధారంగా వర్గీకరించినది.

A) తక్కువ ఆదాయ దేశాలు - 975 $ కన్నా తక్కువ తలసరి ఆదాయం కల దేశాలు

B) మద్య ఆదాయ దేశాలు - 976 $ నుండి 11,905 $ మధ్య కలవి.

ఇవి 2 రకాలు

1. దిగువ మధ్య - 976 $ నుండి 3,855 $ అదాయం గల దేశాలు
2. ఎగువ మధ్య దేశాలు - 3856 $ నుండి 11,905 $ ఆదాయం గలవి.

C) అధిక ఆదాయం గల దేశాలు - 11,906 $ కన్నా ఎక్కువ ఆదాయం కలవి.

**అల్పాభివృద్ధి దేశాల లక్షణాలు**

❖ అల్పాభివృద్ధి దేశాలు ప్రధానంగా వ్యవసాయ ప్రాధాన్యత గల దేశాలు. ఇవి జనాభా పెరుగుదల, నిరుద్యోగిత, పేదరికం, అల్పజీవన ప్రమాణ స్థాయి మొదలైన అనేక సమస్యలతో సహజీవనం చేస్తాయి. వీటికి ప్రధానంగా ఈక్రింది లక్షణాలు ఉంటాయి.

1. తక్కువ తలసరి ఆదాయం
2. వ్యవసాయ ప్రాధాన్యత
3. అధిక జనాభా పెరుగుదల
4. అధిక నిరుద్యోగిత
5. మూలధనం కొరత
6. అధిక ఆదాయ అసమానతలు
7. వనరుల అల్ప వినియోగం
8. ముడి సరుకుల ఎగుమతి
9. అధిక పేదరికం ప్రభావం
10. అల్ప మానవ వనరుల వృద్ధి, సంక్షేమం
11. సామాజిక, ఆర్థిక, విత్తరంగాల్లో వైవిధ్యం
12. వెనుకబడిన ఆర్థిక వ్యవస్థలు
13. తక్కువ జీవన ప్రమాణ స్థాయి
14. తక్కువ సాంకేతిక పరిజ్ఞానం, ఉత్పత్తులు
15. అధిక ఆదాయ అసమానతలు

## 5. ఆర్థికాభివృద్ధి - సూచికలు (Measurement of Development) :

❖ ఒక దేశం ఆర్థికాభివృద్ధి ఎంతవరకు జరిగింది అని అంచనాకోసం లేదా కొలుచుటకు వివిధ రకాల సూచికలు ఉన్నాయి. ఆర్థికాభివృద్ధిలో అనేక రకాల ఆర్థిక, వ్యవస్థా పూర్వక, సంస్థాగత అంశాలు ఉన్నాయి. కాబట్టి దీన్ని లెక్కింపుకు 1960 వరకు జాతీయాదాయం (GNP) సూచికగా తీసుకున్నారు. తర్వాత కాలక్రమంలో సూచికలు అనేక మార్పులకు లోను అయ్యాయి. ఈక్రిందివి ముఖ్యమైన సూచికలుగా చెప్పవచ్చు.

**1. వాస్తవిక స్థూల జాతీయ ఉత్పత్తి (Real GNP)**

❖ దీన్ని సైమన్ కుజ్‌నెట్స్, మీర్, వీనర్, ఫ్రాంకెల్ మొదలైన వారు సమర్థించారు. నిజ GNP పెరిగితే ఆర్థికాభివృద్ధి జరిగినట్లు బావించారు. దీన్ని ఈక్రింది సూత్రంతో కొలుస్తారు.

$$\text{వాస్తవ GNP} = \frac{\text{మార్కెట్ ధరల్లో GNP}}{\text{ప్రస్తుత సం॥ ధరల సూచి}} \times 100$$

మార్కెట్ ధరల్లో GNP = GNP x మార్కెట్ ధరలు

$$\text{ప్రస్తుత సం॥ ధరల సూచి} = \frac{\text{ప్రస్తుత సం॥ ధరలు}}{\text{ఆధార సం॥ ధరలు}}$$

**2. తలసరి ఆదాయం (PGI)**

❖ తలసరి ఆదాయం పెరుగుదల ఆర్థికాభివృద్ధి సూచికగా బావిస్తారు.

$$PCI = \frac{\text{జాతీయాదాయం}}{\text{జనాభా}}$$

❖ అయితే దీనిపై ధరల ప్రభావం వల్ల ధరలు పెరిగితే తలసరి

Scanned by TapScanner

ఆదాయం పెరిగినా ఉత్పత్తి పెరగనందువల్ల ఆర్థికాభివృద్ధి జరగదు. కాబట్టి దీన్ని వాస్తవిక తలసరి ఆదాయం ద్వారా లెక్కించవచ్చు.

వాస్తవిక తలసరి ఆదాయం = $\frac{\text{వాస్తవిక జాతీయాదాయం}}{\text{జనాభా}}$

**3. నికర ఆర్థిక సంక్షేమ స్థాయి**

ఆదాయ సూచికను ఆర్థిక సంక్షేమ కొలమానం (Measure of Economic Welfare - MEW) గా విలియం నర్థవుస్, జిమ్స్ టోబిన్‌లు అభివృద్ధి చేశారు. ఈ MEW ను పాల్ శామ్యూల్‌సన్ నికర ఆర్థిక సంక్షేమం NEW (Net Economic Welfare) గా పేరు మార్చెను. ఈక్రింది దానిలో NEWను కొలవచ్చు.

NEW (**నికర ఆర్థిక సంక్షేమ సూచి**) = వాస్తవ స్థూల జాతీయ ఉత్పత్తి + విశ్రాంతి సమయం + మార్కెటేతర కార్యకలాపాలు – పర్యావరణ కాలుష్యవ్యయాలు

**4. భౌతిక జీవన ప్రమాణ సూచి**

**(PQLI - Physical Qualities of Life Index)**

❖ 1979లో PQLI ని మోరిస్, డెవిడ్, మోరిస్‌లు అభివృద్ధి చేశారు. దీనిలో 1) ఆయుర్దాయం, శిశుమరణాలు, అక్షరాస్యత అనే అంశాల ద్వారా నిర్మిస్తారు.

**5. సమీకృత అభివృద్ధి సూచి**

**(Composite Index of Development)**

❖ ఆరోగ్యం, విద్యా, ఉద్యోగిత, మౌళిక సదుపాయాలు, పట్టణీకరణ మొదలైన 11 అంశాలతో ఇ.ఇ. హెగెన్ తయారు చేసెను. డోనాల్డ్ న్యోరొస్కి 14 అంశాలతో, ఇర్‌మా ఇడల్మన్, సింధియా మోరిస్‌లు 41 అంశాలతో నిర్మించారు.

**6. మానవాభివృద్ధి నివేదిక (HDI)**

❖ దీనిని UNDP వారు 1990లో రూపొందించారు. ఇది మహబూబ్ ఉల్ హక్ ఆద్వర్యంలో రూపొందించారు. దీనిలో ఆయుర్ధాయం, అక్షరాస్యతక, వాస్తవిక తలసరి ఆదాయం అనే 3 అంశాలతో కొలుస్తారు.

**7. లింగ సంబంధిత అభివృద్ధి సూచిక**

**(Gender Related Development Index - GDI)**

❖ దీనిని 1995 నుండి మానవాభివృద్ధి నివేదికలో లెక్కిస్తున్నారు. ఇది స్త్రీ పురుష వ్యత్యాసం. లెక్కించే దీనిలో స్త్రీలకు చెందిన అయుర్ధాయం, అక్షరాస్యత తలసరి ఆదాయం వంటి అంశాల ద్వారా వీటిని లెక్కిస్తారు.

**8. లింగ సాధికారత సూచి**

**(Gender Empowerment Index - GEM)**

❖ HDR దీనిని 1995లో ప్రవేశపెట్టింది. ఇది ఆర్థిక, రాజకీయ జీవితంలో స్త్రీ భాగస్వామ్యం తెలుపుతుంది. GEM ద్వారా 1) స్త్రీ సాధికారత 2) రాజకీయ ఆర్థిక అంశాల్లో స్త్రీలు పాల్గొనటం 3) ఆర్థిక, రాజకీయ అంశాల్లో స్త్రీల లింగబేధం మొదలైన అంశాలు లెక్కిస్తారు.

**9. మానవ పేదరిక సూచి - I**

**(Human Poverty Index - HPI - 1)**

❖ HDR దీన్ని 1997లో ప్రవేశపెట్టింది. దీనిలో కూడా HDI లోని అంశాలే తీసుకుంటారు. HPI - 2 ను 1998లో ప్రవేశపెట్టారు.

**10. గ్రీన్ ఇండెక్స్**

❖ దీన్ని ప్రపంచ బ్యాంకు పర్యావరణ, సుస్థిరాభివృద్ధి విభాగం అభివృద్ధి చేసింది. దీనిని ఉత్పత్తి చేసిన ఆస్తులు, సహజవనరులు, మానవ వనరులు ఆధారంగా దీన్ని లెక్కిస్తారు.

**6. అభివృద్ధి సిద్ధాంతాలు (Theories of Development):**

❖ అభివృద్ధి సాధనలో దేశాలు అనుసరించే విధానాలు, వ్యూహాల్లో అనేక అంశాలు ఉన్నాయి. వీటి ద్వారా అభివృద్ధి జరిగే విధానం వీరు వివరించారు. వీటిలో ముఖ్యమైనవి

**1. సాంప్రదాయ సిద్ధాంతం (Classical thoery) :**

❖ దీన్ని సాంప్రదాయవాదులు అయిన స్మిత్, రికార్డో, మాల్థస్ మొదలైన వారు ప్రతిపాదించారు. అభివృద్ధికి సంబంధించి సాంప్రదాయ వాదుల సిద్ధాంతాల్లో ఈక్రింది అంశాలు ఉంటాయి.

ఎ) స్వేచ్ఛా వ్యవస్థ / ప్రభుత్వ జోక్యం లేకపోవటం (Liassafair - Policy)

బి) అభివృద్ధికి మూలధన సంచయనం ప్రధాన కారకం

సి) పెట్టుబడుల ప్రోత్సాహంకు లాభాలు వృద్ధి

డి) క్రమంగా లభాలు క్షీణిస్తాయి

ఇ) స్తబ్ధత స్థితి (Stationary state) – ఈ స్థితిలో మూలధన సంచయన ప్రక్రియ ఆగిపోయి లాభాలు శూన్యంగా మారే వరకు గల స్థితిని స్తబ్ధత స్థితి అంటారు. ఈ దశ ఉంటుందని సాంప్రదాయ వాదులు బావించారు.

**2. కార్ల్ – మార్క్స్ సిద్ధాంతం :**

❖ కార్ల్ మార్క్స్ వర్గ పోరాటం ద్వారా ఆర్థికాభివృద్ధి దశలను గతి చారిత్రక భౌతిక దృష్టిలో విశ్లేషించెను. సామాజిక పరిణామంలో పెట్టుబడిదారి వ్యవస్థ ఆవిర్భావం దారి తీసిందో తెలిపాడు. సమాజంలో 1) ఆదిమదశ 2) బానిసదశ 3) భూస్వామ్య దశ 4) పెట్టుబడిదారి వ్యవస్థ 5) సామ్యవాద వ్యవస్థ 6) అడ్వాన్స్‌డ్ కమ్యూనిజం ఈ



Scanned by TapScanner

దశల ద్వారా రాజ్యం అంతరించునని తెలిపెను. పెట్టుబడిదారి వ్యవస్థ నిరుద్యోగితకు దారి తీయునని ఆ నిరుద్యోగితను "Industrial Reserved Army" గా పిలిచెను.

వస్తు విలువ మూడు అంశాలపై ఆధారపడునని తెలిపెను.

1) స్థిర మూలధనం (c)

2) చర మూలధనం (v)

3) మిగులు విలువ (s) పై ఆధారపడునని తెలిపెను. దీని ఆధారంగా

1) శ్రామిక దోపిడి / మిగులు విలువ s/v గాను

2) OCC (Organic Composition of Capital) – ఇది స్థిర, మొత్తం మూలధనం. ఇది పెరిగితే నిరుద్యోగిత పెరుగును. సాంకేతిక ప్రగతిపై ఆధారపడును. OCC సాంకేతిక ప్రగతి స్థిర మూలధనం (C) ని పెంచును.

$OCC=\frac{C}{C+V}$ గా చెప్పవచ్చు.

3) లాభాల రేటు $S/_{S+V}$ గా తెలిపెను.

**3. షుంపిటర్ సిద్ధాంతం**

❖ షుంపిటర్ తన సిద్ధాంతాన్ని "నవ కల్పనలు" ఆధారంగా వివరించాడు. ఈయన "The theory of Economic Development" అనే గ్రంథం రచించెను. పెట్టుబడి వ్యవస్థలో అభివృద్ధి క్రమంగా జరగదని వాటిలో అంశాలు ఉన్నాయని ఈ వ్యవస్థ నవకల్పనల ద్వారా వృద్ధి జరిగి సామాజిక సంస్థలు, విలువలు మారుతాయని తెలిపెను. షుంపిటర్ తన నవకల్పనల సిద్ధాంతాన్ని ఈక్రింది అంశాల ద్వారా తెలిపెను.

1) ఆర్థిక వ్యవస్థలో నిరంతర మార్పులు జరుగుతాయి (బ్యాంక్ పరపతి సృష్టి ద్వారా)

2) నవకల్పనలు, ఉద్యమ దారిత్వం

3) అవిచ్ఛిన్నమైన ఇబ్బందులు

4) ఉత్పత్తి ఫలంలో నవకల్పనలు స్వయంగా మార్పులు తెస్తుంది.

5) బ్యాంకుల పరపతి, పొదుపులు

6) సౌభాగ్యం (Boom)

7) మాంద్యం (Recession)

8) డెఫ్లిషన్ (Diflation)

9) పునరుద్ధరణ (Revival)

❖ పెట్టుబడిదారి వ్యవస్థ పెట్టుబడిదారులు స్థబ్దంగా ఉన్నంతకాలం మనుగడలో ఉంటుందని తెలిపెను. ఆర్థిక వ్యవస్థలో చలనాలు తరంగాలుగా ఒకదాని తర్వాత ఒకటి వస్తుందని తెలిపెను. ఉద్యమదారుడు నవకల్పనల ద్వారా 1) ఉత్పత్తి పద్ధతుల్లో మార్పు 2) కొత్త సంస్థల స్వరూపం 3) నూతన ముడిపదార్థాలు 4) నూతన మార్కెట్లు మొదలైన వాటి అభివృద్ధి జరుగునని తెలిపెను. తద్వారా పునరుద్ధరణలు (Revival) ఆర్థిక వ్యవస్థలో జరిగి ఆర్థికాభివృద్ధి జరుగునని షుంపీటర్ తెలిపెను.

**ఆర్థికవృద్ధి - హారడ్, డోమర్ నమూనా**

❖ హారడ్, డోమర్‌లు ఆర్థిక వ్యవస్థ వృద్ధికి పెట్టుబడులకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. వీరు పెట్టుబడులు ఆదాయం, ఉత్పాదక శక్తి పెంచునని ఇది పెట్టుబడి నిల్వ ద్వారా సాధ్యం అవుతుందని తెలిపారు. ఆర్థిక వ్యవస్థలో సంపూర్ణ ఉద్యోగిత కోసం దీర్ఘకాలంలో నికర పెట్టుబడులు క్రమంగా పెంచాలన్నారు.

1) **డోమర్ నమూనా :** డోమర్ నమూనా కొన్ని ప్రశ్నల ఆధారంగా వివరించెను. పెట్టుబడులు అనేవి ఆదాయం, ఉత్పత్తిశక్తిని పెంచును. సంపూర్ణ ఉద్యోగిత సాధించుటకు, ఆదాయం పెరుగుదల, ఉత్పత్తి పెరుగుదలకు సమానంగా ఎంత రేటులో పెట్టుబడులు పెంచాలి. దానికి సమాధానంగా డోమర్ సమిష్టి డిమాండ్, సమిష్టి సప్లయిలో సమతుల్యం ఉండేవరకు పెట్టుబడులు పెంచుట ద్వారా సంపూర్ణ ఉద్యోగిత సాధించవచ్చని తెలిపాడు.

2) **హారడ్ నమూనా :** హారడ్ నమూనా ప్రధానంగా మూడు వేర్వేరు వృద్ధి రేట్లపై ఆధారపడి ఉంది.

1) వాస్తవిక వృద్ధి రేటు (G) – ఇది పొదుపులు (S), మూలధన ఉత్పత్తి నిష్పత్తి (COR) నిర్ణయించబడును. ఇది వృద్ధిరేటులో స్వల్పకాల చక్రియ తేడాలు వివరించును.

2) వారెంటెడ్ వృద్ధిరేటు (GW) – ఇది ఆర్థిక వ్యవస్థలో ఆదాయ పెరుగుదల రేటు పూర్తి సామర్థ్యం / సమర్థత () ను తెలుపును.

3) సహజ వృద్ధి రేటు (Gn) – హారడ్ తెలిపిన Gn అనేది అభిలాషణీయ సంక్షేమంను తెలుపును. ఇది పొటెన్షియల్ / సంపూర్ణ ఉద్యోగిత వృద్ధి రేటు అంటారు.

హారడ్ ప్రకారం ఆర్థిక వ్యవస్థ G = Gw = Gn ఉంటే గరిష్ఠ వృద్ధి రేటులో అభిలాషణీయ సంక్షేమం అందించు సంపూర్ణ ఉద్యోగితా సమతుల్యంను తెలుపును.

హారడ్ వృద్ధి రేటు = S / COR

**నవ్య సాంప్రదాయ సిద్ధాంతాలు**

**సోలో నమూనా – దీర్ఘకాల వృద్ధి నమూనా (Solow Model -**



Scanned by TapScanner

Long Run Growth Model) :

❖ సోలో ప్రత్యామ్నాయాలుగా పెట్టుబడి, శ్రామికుల కారకాలు, ఉత్పత్తికి మధ్య గల ఉత్పత్తి ఫలంను సోలో వివరించును. సోలో నమూనాలో చర కారకాల సాంకేతిక గుణకం దీర్ఘకాలంలో మూలధన ఉత్పత్తి నిష్పత్తి సమతుల్యం అయ్యే విధంగా ఉంటుందని తెలిపెను.

❖ ముందుగా ప్రారంభ పెట్టుబడి నిష్పత్తి, శ్రామికుల కన్నా తక్కువైతే, పెట్టుబడి మరియు ఉత్పత్తి శ్రామిక శక్తి కన్నా చాలా నెమ్మదిగా పెరుగుదల ఉంటుంది. ఒకవేళ పెట్టుబడి నిష్పత్తి, శ్రామికుల కన్నా ఎక్కువైతే పెట్టుబడులు, ఉత్పత్తి పెరుగుదల వేగంగా ఉంటుంది. ఈ విధంగా సోలో శ్రామిక పెట్టుబడి నిష్పత్తి ఆధారంగా క్రమవృద్ధిని వివరించెను.

వ్యవస్థ శ్రామిక శక్తి వృద్ధిరేటు, క్రమవృద్ధి తరుగుతున్నప్పుడు దానికదే సర్దుబాటు చేసుకుంటుందని సోలో ఈక్రింది సమీకరణం ద్వారా వివరించెను.

హరడ్, డోమర్ నమూనాను సోలో అభివృద్ధి చేసెను.

$$\frac{\Delta K}{K} = \frac{\Delta L}{L} = \frac{\Delta Y}{Y}$$

**క్రమవృద్ధి సిద్ధాంతం :**

❖ క్రమవృద్ధి సిద్ధాంతం అనేది నిశ్చల విశ్లేషణలో దీర్ఘకాల సమతుల్యంను వివరిస్తుంది. ఇది సమతుల్యవృద్ధి భావనకు అనుగుణంగా ఉంటుంది. క్రమవృద్ధి సిద్ధాంతం ఆర్థిక వ్యవస్థలోని చలాంకాలు అయిన ఉత్పత్తి, జనాభా పెట్టుబడి నిల్వ, మూలధనం, సాంకేతిక పరిజ్ఞానం, పొదుపులు, స్థిరంగా ఉంటాయని లేదా స్థిర సామర్థ్యం ఉంటుందని తెలుపును.

**క్రమవృద్ధి భావన - నవ్య సాంప్రదాయ వాదుల విశ్లేషణ**

1) హరడ్ ప్రకారం - ఆర్థిక వ్యవస్థ క్రమవృద్ధి స్థితిలో వృద్ధిరేటు అనేది Gw = Gn ఉంటుందని తెలిపెను.
2) జోన్ రాబిన్‌సన్ - స్వర్ణయుగంగా భావించెను
3) మీడే ప్రకారం క్రమ స్థిరవృద్ధి అనేది సాంకేతిక పరిజ్ఞానం స్థిరంగా ఉండి జనాభా పెరుగుదల రేటు స్థిర అనుపాతంగా ఉన్నస్థితిలో మొత్తం ఆదాయం, తలసరి ఆదాయం వృద్ధిరేటు స్థిరంగా ఉన్నస్థితినే క్రమవృద్ధి అని భావించెను.
4) సోలో ప్రకారం క్రమవృద్ధి అనేది శ్రామిక శక్తి, సాంకేతిక అభివృద్ధి విస్తరణపై ఆధారపడుతుందని తెలిపినాడు.

**క్రమ, స్థిర వృద్ధి - లక్షణాలు :**

క్రమవృద్ధి స్థిర వృద్ధి లక్షణాలు లేదా నవ్య సాంప్రదాయ వృద్ధి సిద్ధాంతం హరడ్ డోమర్ నమూనా ప్రమేయాలపై ఆధారపడి ఉన్నాయి.

1) ఆర్థిక వ్యవస్థలో వినియోగానికి లేదా ఉత్పత్తి కారకంగా కాని లేదా పెట్టుబడి నిల్వగా వాడుటకు ఒక వస్తు సముదాయం ఉంటుంది.
2) శ్రామిక శక్తి స్థిర అనుపాతంలో పెరుగును
3) సంపూర్ణ ఉద్యోగిత
4) పొదుపు, ఆదాయ నిష్పత్తి స్థిరం
5) మూలధన ఉత్పత్తి నిష్పత్తి
6) సాంకేతిక పరిజ్ఞానం స్థిరం
7) శ్రమకు మూలదనం ప్రత్యామ్నాయాలు కావు.

## 7. వృద్ధి వ్యూహాలు

**1) సంతులిత వృద్ధి సిద్ధాంతం (Balanced Growth Theory):**

❖ సంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని రోడాన్, రాగ్నర్‌నర్క్స్, ఆర్థర్ లూయిస్‌లు తెలిపారు. అయితే ఈ సిద్ధాంతాన్ని ఎక్కువగా అభివృద్ధి చేసింది రాగ్నర్‌నర్క్స్‌గా పేర్కొంటారు. రాగ్నర్‌నర్క్స్ "Problems of Capital Formation in Under Developed Countries (1953)" అనే గ్రంథంలో దీన్ని వివరించాడు. నర్క్స్ పేదరికం విషవలయాలు, అంతర్జాతీయ ప్రదర్శన ప్రభావం మొదలైనవి తెలిపెను. ఈ సిద్ధాంతం ప్రకారం వెనుకబడిన దేశాల్లో మార్కెట్ల అభివృద్ధికోసం అన్నిరంగాల్లో ఒకేసారి పెట్టుబడి చేయాలని తెలుపుతుంది. వెనుకబడిన దేశాలలో మార్కెట్లు పరిమితంకు కారణం పేదరికం విషయాలని తెలిపెను. ఇవి డిమాండ్, సప్లయిల వైపు ఉంటాయి.

**డిమాండ్ విషవలయాలు :**

❖ తక్కువ ఆదాయం, అల్ప డిమాండ్, అల్పపెట్టుబడి, అల్ప మూలధనకల్పన, అల్ప ఉత్పత్తికి దారి తీయునని తెలుపును.

**సప్లయి విషవలయాలు :**

❖ అల్ప ఆదాయాలు, అల్ప పొదుపు, అల్ప పెట్టుబడి, అల్ప మూలధన కల్పన, అల్ప ఉత్పత్తి తిరిగి తక్కువ ఆదాయానికి దారి తీయును.

❖ రాగ్నర్‌నర్క్స్ సప్లయి కంటే డిమాండ్ విషవలయంకు అధిక ప్రాధాన్యత ఇవ్వడానికి కారణం పెట్టబడికి ప్రోత్సాహం ఇచ్చింది డిమాండ్ లేదా మార్కెట్లు.

వ్యవసాయంలో ప్రచ్ఛన్న నిరుద్యోగులను నిజ పొదుపుగా వాడి మూలధన కల్పనకు ఉపయోగించాలని తెలిపెను. ఈ సూత్రం జె.బి. సే. మార్కెట్ సూత్రంపై ఆధారపడి ఉంది.

**విమర్శ :**

❖ ఈ సూత్రం సాంప్రదాయ మార్కెట్ సూత్రంపై ఆధారపడటం,



Scanned by TapScanner

వెనుకబాటుతనం గల దేశాలు భారీ స్థాయిలో పెట్టుబడి చేయలేవు. అంతేకాక సింగర్ హర్షమన్, కురిహార మొదలైన వారు ప్రచ్ఛన్న నిరుద్యోగులను పొదుపుగా వాడటాన్ని విమర్శించారు.

**2 కనీస కృషి సిద్ధాంతం(Critical Minimum Effort theory):**

❖ కనీస కృషి సిద్ధాంతాన్ని హార్వే లెబాన్ స్టెయిన్ ప్రతిపాదించెను. దీన్ని ఈయన "Economic Backwardness and Economic Growth" అనే గ్రంథంలో తెలిపెను. ఈ సిద్ధాంతంలో లాబెన్‌స్టెయిన్ ఆదాయం, జనాభా, పెట్టుబడుల మధ్య ఉండే సంబంధం తెలిపాడు. ఆర్థికాభివృద్ధి నిర్ణయాంశాలలో జానాభా పెరుగుదల దేశ ఆదాయాన్ని తగ్గించును. అదే పెట్టుబడి అనేది ఆదాయాన్ని పెంచుతుంది. ఆర్థికవృద్ధి జరగాలంటే ఆదాయం తగ్గించే కారకం జనాభా కంటే, ఆదాయం పెంచే కారకం పెట్టుబడి బలంగా ఉండి ఒక కనీస పరిమాణంలో ఉండాలి. ఇలా ఈ కనీస పెట్టుబడినే కనీస కృషి సిద్ధాంతం అంటారు.

జనాభా<పెట్టుబడి→కనీసపెట్టుబడి< పేదరిక విషవలయాలు↓ / తలసరి ఆదాయం↑

**3) బిగ్‌పుష్ సిద్ధాంతం:**

❖ బిగ్‌పుష్ సిద్ధాంతంను రొజెన్‌స్టిన్ రోడాన్ ప్రతిపాదించెను. అల్పాభివృద్ధి దేశాలలో నెలకొని ఉన్న ఆర్థికాభివృద్ధి ఆటంకాలను అధిగమించి వృద్ధిమార్గంలో పయనింపజేయాలంటే భారీ పెట్టుబడులతో కూడిన సమగ్ర విధానం అవసరం. రోడాన్ ఆర్థిక వ్యవస్థలో అవిభాజ్యతాల వల్ల లభించే బాహ్యా ఆదాలకు ప్రాధన్యత ఇచ్చాడు. అవిభాజ్యల వల్ల లభించే ఆదాలు ఎక్కువగా ఉన్న రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టి ఒక ఊపు తీసుకురావటం వల్ల ఆర్థిక వ్యవస్థ వేగం అందుకుని అభివృద్ధి చెందును. ఆర్థికవ్యవస్థకు కనీస స్థాయిలో తీసుకువచ్చే ఈ ఊపును “బిగ్‌పుష్” అంటారు. రోడాన్ ఈక్రింది అవిభాజ్యతలు పేర్కొన్నాడు.

1) ఉత్పత్తి ఫలంలో అవిభాజ్యతలు (Indivisibilities of Production Function)

2) డిమాండ్‌లో అవిభాజ్యతలు

3) పొదుపు సరఫరాలో అవిభాజ్యతలు

**అసంతులిత వృద్ధి సిద్ధాంతం(Unbalanced Growth Theory):**

సంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని పాల్ స్ట్రీటన్, సింగర్, కిండల్ బర్గర్, హర్షమన్‌లు విమర్శించి అసంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని తెలిపారు. ఈ సిద్ధాంతాన్ని హర్షమన్ క్రమపద్ధతిలో వివరించాడు. ఆర్థికవ్యవస్థలో అన్ని రంగాల్లో ఒకే సమయంలో పెట్టుబడులు చేయాలని తెలిపే సంతులిత వృద్ధి సిద్ధాంతంకు వ్యతిరేకంగా అసంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని తెలిపారు. దీని ప్రకారం కొన్ని ఎంపిక చేసిన రంగాల్లో మాత్రమే పెట్టుబడి పెట్టడాన్ని అసంతులిత వృద్ధి సిద్ధాంతం అంటారు. కొన్ని రంగాల్లో పెట్టుబడులు చేయుటకు కారణం వెనుకబడిన దేశాల్లో మూలధనం కొరతగా ఉండటం. ఎంపికైన రంగాలు క్రమంగా మిగిలిన రంగాలను వృద్ధి చేస్తాయని తెలిపారు. హర్షమన్ ప్రకారం 2 రకాల పెట్టుబడులు ఉన్నాయి.

**1) సాంఘిక అవస్థాపన మూలధనం (Soc - Social Overhead Capital):**

వివిధ రంగాలకు అవసరం అయ్యే ఉత్పాదకాలు దీని ద్వారా ఉత్పత్తి చేస్తారు.

ఉదా: రవాణా, విద్యా, వైద్యం, శాంతి భద్రతలు

**2) ప్రత్యక్ష ఉత్పత్తి పెట్టుబడి (Directly Product Activity)**

హర్షమన్ ప్రకారం

1) ఎక్కువ బహిర్గత ఆదాలను వినియోగించే పరిశ్రమల్లో పెట్టే పెట్టుబడులు “అభిసరించే పెట్టుబడులు” గా (Convergent Investments) వర్ణించెను. వీటిని ప్రేరిత పెట్టుబడులు(Induced Investment). DPA లో పెట్టుబడులు బహిర్గత ఆదాలు వినియోగించుకుంటాయి.

2) బహిర్గత ఆదాలు సృష్టించే పరిశ్రమలో చేయు పెట్టుబడులను “అపసరించు పెట్టుబడులు (Divergent Investments) గా వర్ణించెను. ఇవి సమాజానికి అత్యధికమేలు చేస్తాయి. SOC లో పెట్టుబడులు బహిర్గత ఆదాలు సృష్టిస్తాయి.

**అపరిమిత శ్రామిక సప్లయి (Unlimited Supply of labour)**

❖ ఈ సూత్రాన్ని ఆర్థర్ లూయిస్ ప్రతిపాదించాడు. ఆర్థిక వ్యవస్థలో జీవనాధార రంగంలో మిగులు శ్రామికులు అందరిని పెట్టుబడిదారీరంగంలో ఉపయోగించి అభివృద్ధి చెందవచ్చని తన "Development with Unlimited Supply of labour" అనే గ్రంథంలో వివరించెను. ఇతని ఆర్థిక నమూనా శ్రామిక మిగులుపై ఆధారపడి ఉంది.

**మిర్డాల్ - విస్తరణ ప్రభావాలు (Spread-Back wash effects)**

❖ గున్నార్ మిర్డాల్ ప్రకారం అంతర్జాతీయ అసమానతలు, వెనుకబడిన దేశాల్లో ప్రాంతీయ అసమానతలకు కారణాలుగా విస్తరణ, వెనుకబాటు ప్రభావాలు (Spread effect, Backwash effects) కారణాలు అని తెలిపెను.

❖ ఒక ప్రాంత ఆర్థికాభివృద్ధి మరొక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే

Scanned by TapScanner

దాన్ని విస్తరణ ప్రభావంగాను, లేదా మరొక ప్రాంతాన్ని వెనుకబాటుకు కారణం కావటాన్ని వెనుకబాటు ప్రభావం అంటారు. ఆర్థికాభివృద్ధి జరగాలంటే వెనుకబాటు ప్రభావం కన్నా విస్తరణ ప్రభావాలు ఎక్కువగా ఉండాలని మిర్దాల్ తెలిపెను.

- ❖ వెనుకబాటు ప్రభావాలు
- ❖ విస్తరణ ప్రభావాలు ఆర్థికాభివృద్ధి
- ❖ ఇవి ప్రత్యక్ష ఉత్పత్తి కార్యక్రమాలు (DPA) అనేవి అన్ని రంగాల మూలధనం, వినియోగ వస్తు ఉత్పత్తికి దోహదం చేయును. అసంతులిత వృద్ధికి SOC కొరత ద్వారా మరియు దాని ఆధిక్యత ద్వారా సాధించవచ్చు. హర్షమన్ ప్రకారం ముందు, వెనుక అనుబంధ పరిశ్రమలు, దిగుమతి ప్రత్యామ్నాయ పరిశ్రమలు స్థాపించాలి. ఒక పరిశ్రమ ఉత్పత్తి మరొక పరిశ్రమకు ఉత్పత్తి కారకాలుగా ఉంటే అది ముందు అనుబంధాలుగా, దానికి ముడి పదార్థాలు అందించే సంస్థల వృద్ధిని వెనుక అనుబంధాలు అంటారు. హర్షమన్ అభివృద్ధి అనేది అసమతౌల్యాల వలయం (Chains of disequalibria) గా వర్ణించెను.

**తక్కువ స్థాయి సమతుల్య స్తంభన :(Low Level Equilibrium Trap):**

- ❖ దీన్ని అభివృద్ధి చెందుతున్న దేశాల కోసం ఆర్.ఆర్. నెల్సన్ అల్పస్థాయి సమతుల్య స్తంభనను లెబాన్‌స్టెయిన్ కనీస కృషి సిద్ధాంతం లాగా మాల్థస్ జనాభా సిద్ధాంతంపై ఆధారపడి ఉంది. తక్కువ అభివృద్ధి దేశాలు జీవనాధార స్థాయి ఆదాయం వద్ద నిలకడ సమతుల్యంలో ఉంటాయి. ఇక్కడ పొదుపులు పెట్టుబడులు తగ్గి జనాభా పెరుగుదల వల్ల తిరిగి తలసరి ఆదాయం జీవనాధార స్థాయికి చేరును. కాబట్టి ఇవి "అల్పస్థాయి సమతుల్య బోను" లో చిక్కుకుని ఉండి, వాటి అభివృద్ధి భారీ పెట్టుబడులు చేయాలని తెలిపెను.

**8. ఆర్థికాభివృద్ధిలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాల పాత్ర :**

- ❖ ఏ ఆర్థిక వ్యవస్థ అయినా వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగం ఉంటాయి. వీటిలో వ్యవసాయం అత్యధిక కీలక రంగంగా ఉండి ప్రధాన రంగంగా ఉంటుంది. కాబట్టి వ్యవసాయం, దాని అనుబంధ రంగాలైన అటవి, చేపలు, పాల ఉత్పత్తులు మొదలైన వాటిని ప్రాథమిక రంగం అంటారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవసాయ రంగం అత్యధిక ప్రాధాన్యత ఉంది.

**అభివృద్ధిలో వ్యవసాయ రంగం పాత్ర :**

1) పెరిగే జనాభాకు ఆహార పదార్థాల సరఫరా
2) పారిశ్రామిక పదార్థాలకు డిమాండ్ పెంచుట
3) విదేశీ మారకం ఆర్జన వ్యవసాయ ఎగుమతుల ద్వారా పెంపు
4) ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణ స్థాయి పెంచును
5) వ్యవసాయ మిగులు వ్యవసాయేతర రంగాల్లో పెట్టుబడి పెంచును
6) పేదరిక నిర్మూలనకు వ్యవసాయ రంగవృద్ధి ఒక వ్యూహం
7) సమాజంకు "ఆహార భద్రత" అందించును.
8) రవాణా, గిడ్డంగి సౌకర్యాల కల్పన
9) వలసల నివారణ, ఉద్యోగిత కల్పన
10) వ్యవసాయ ఆధారిత పర్యాటకం వృద్ధి

**ఆర్థికాభివృద్ధిలో పారిశ్రామిక రంగం పాత్ర :**

- ❖ ముడి పదార్థాలను ఉత్పత్తి ప్రక్రియలో వినియోగించి ఉత్పాదక, వినియోగ వస్తువులుగా తయారు చేయటాన్ని పారిశ్రామికీకరణ అంటారు. పారిశ్రామికీకరణ వ్యవసాయ రంగం అభివృద్ధికి కృషి చేస్తూ జాతీయాదాయం పెంచుతూ సమతుల్య అభివృద్ధికి దోహదం చేస్తుంది. పారిశ్రామిక రంగం ఉత్పత్తి, ఉద్యోగిత, ఆదాయాలు, తలసరి ఆదాయం, వినియోగ వ్యయాలతో పాటు జీవన ప్రమాణ స్థాయి పెరిగి మానవ వనరుల వృద్ధి జరుగును. ఈ విధంగా పారిశ్రామిక రంగం UDC ల్లో అభివృద్ధికి విస్తృతమైన కృషి చేయును.

**పారిశ్రామిక రంగం పాత్ర :**

1) పారిశ్రామిక రంగం వాటా పెంచును
2) ఉద్యోగిత, ఉపాధి కల్పన పెంచను
3) అవస్థాపన సౌకర్యావ వృద్ధి
4) ప్రాంతీయ సమాన అభివృద్ధికి దోహదం చేయును
5) ప్రజా జీవన ప్రమాణం పెంచును
6) వ్యవసాయ రంగ వృద్ధికి అవసరం అయ్యే యంత్రాలు, ఎరువులు అందించెను.
7) ప్రాంతీయ అసమానతలు తగ్గించును
8) పారిశ్రామిక వైవిధ్య వస్తు ఉత్పత్తులు లభ్యత
9) ఆర్థిక వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానం లభ్యత పెంచును
10) సమాచార, సాంకేతిక సేవా రంగాల వృద్ధికి దోహదం చేయును

**9. ఉత్పత్తి పద్ధతుల ఎంపిక : (Choice of Techniques) :**

- ❖ ఆర్థికాభివృద్ధి సాధనకు దేశంలో లభ్యం అయ్యే ఉత్పత్తి కారకాలను అభిలాషణీయంగా ఎలా వినియోగించుకోవాలో తెలుపుతూ ఉత్పత్తి గరిష్ఠం చేయుటకు శ్రమ, మూలధనంల పాత్రను ఉత్పత్తి పద్ధతుల ఎంపిక తెలుపును.
- ❖ ఒక ఆర్థిక వ్యవస్థకు అందుబాటులో ఉన్న వివిధ ఉత్పత్తి పద్ధతుల నుండి అనువైన ఒక ఉత్పత్తి పద్ధతిని ఎంపిక చేసుకునే



Scanned by TapScanner

ప్రక్రియను "ఉత్పత్తి పద్ధతుల ఎంపిక" అంటారు.

**ఎ.కె. సేన్ విశ్లేషణ :**

❖ ఎ.కె. సేన్ ప్రకారం వివిధ ఉత్పత్తి పద్ధతులు ఆర్థికాభివృద్ధికి వివిధ వ్యూహాలు సూచిస్తాయి మరియు వాటి ప్రభావాలు భిన్నంగా ఉంటాయి. అన్ని పద్ధతుల్లో సమర్థవంతమైన ఉత్పత్తి చేయు పద్ధతిని ఎంపిక చేయుట దీని ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపెను. అంటే ఉత్పత్తి వ్యయం కనిష్ఠంగా ఉంచే ఉత్పత్తి కారకాల సముదాయం (Combination) ఎంపిక చేయాలి. ఉత్పత్తి కారకాల్లో ముఖ్యమైన శ్రమ, మూలధనంలో శ్రమ ధర వ్యయం తక్కువగా ఉంటే శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతిని, మూలధనం ధర, వ్యయం తక్కువగా ఉంటే మూలధన సాంద్రత పద్ధతి అంటారు.

**శ్రమ సాంద్రత పద్ధతి - (Labour Intensive Technique):**

❖ శ్రామికుల ఆధారంగా వస్తుత్పత్తి చేయు ప్రక్రియనే శ్రమ సాంద్రత పద్ధతి అంటారు. UDCలు శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతులు ఎంపిక చేయాలని నర్క్స్, లూయీస్, మేయర్, బాల్డ్‌విన్, కిండల్‌బర్గర్‌లు ప్రతిపాదించారు.

శ్రమ సాంద్రత పద్ధతి - లాభాలు

1) ఉపాధి, ఉద్యోగిత పెంపు
2) మూలధన కొరతకు పరిష్కారం
3) వికేంద్రీకరణ
4) అనుకూల ఆదాయ పంపిణీ
5) ద్రవ్యోల్బణం నివారణ
6) విదేశీ మారకం ఆదా

**శ్రమ సాంద్రత పద్ధతి - లోపాలు :**

1) దీర్ఘకాల అభివృద్ధికి దోహదం చేయవు
2) మూలధన సంచయనంకు తోడ్పడదు
3) నైపుణ్యాభివృద్ధులు జరగవు
4) ముందు, వెనుక అనుబంధాలుండవు
5) అధిక ఉత్పత్తి వ్యయం
6) త్వరిత ఆర్థికాభివృద్ధి జరగదు.

**మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి (Capital intensive Techniques) :**

మూలధనం ఆధారంగా వస్తుత్పత్తి జరిపే ప్రక్రియను మూలధన సాంద్రత పద్ధతి అంటారు. గలెన్‌సన్, లెబాన్‌స్టిన్‌లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అధిక స్థాయి వినియోగం ఆర్థిక అభివృద్ధికి దోహదం చేయునని తెలిపారు.

**మూలధన సాంద్రత పద్ధతి - సుగుణాలు :**

1. త్వరిత ఆర్థికాభివృద్ధి
2. అల్ప ఉత్పత్తి వ్యయం, ధర
3. శ్రామిక ఉత్పాదక పెరుగుదల
4. జీవన ప్రమాణ స్థాయి పెరుగుట
5. సాంఘిక, అవస్థాపన మూలధనం
6. దీర్ఘకాలంలో ఉపాధి పెరుగుట

**మూలధన సాంద్రత పద్ధతి - లోపాలు:**

1. UDC లకు అన్వయించదు
2. నైపుణ్య శ్రామికుల అలభ్యత
3. మూలధనం వృధా
4. అవస్థాపనలు లోపించి ఉండుట
5. విదేశీ చెల్లింపుల సమస్యలు

**సముచిత సాంకేతిక పరిజ్ఞానం (Appropriate Technology):**

❖ శ్రమ, సాంద్రత, మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతులు రెండింటిలోను లాభాలు, లోపాలు ఉన్నాయి. కాబట్టి ఈ రెండు పద్ధతులను సముచిత సముదాయంలో వినియోగిస్తే త్వరితగతిన ఆర్థికాభివృద్ధి సాధనతోపాటు వినియోగం, ఉపాధి పెంపు జరుగును.

**ఐరాస నిపుణుల ప్రకారం :** ఆర్థికాభివృద్ధి ప్రారంభ దశలో శ్రమ సాంద్రత పద్ధతులు ఉపయోగించి, ఆర్థిక వ్యవస్థ పుంజుకున్న తర్వాత మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి వినియోగించాలని పేర్కొన్నారు.

**షుమాచర్ ప్రకారం :** 2 పద్ధతుల్లో మధ్యస్థంగా (Intermediate) ఉన్న సాంకేతిక పరిజ్ఞానం వాడాలని తెలిపెను. ప్రాంతీయ అభివృద్ధిని పెంచే ఈ రకమైన సాంకేతిక పరిజ్ఞానం అమలుకు ఈక్రింది పరిస్థితులు సమకూర్చాలి. అవి

1) ఎక్కువ శాతం జనాభా నివసించే ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటు చేయాలి.
2) చౌక సాంకేతిక పరిజ్ఞానంలో ఉత్పత్తి చేయాలి
3) కారకాల లభ్యత, మరమ్మతు సౌకర్యాలు అందుబాటులో ఉండాలి
4) స్థానికంగా లభ్యం అయ్యే ముడి పదార్థాలలో ఉత్పత్తి చేయాలి.

ఈ విధంగా మధ్యస్థ సాంకేతిక పరిజ్ఞానం గ్రామీణ ప్రాంతాలను (Semi Urban Areas) పాక్షిక పట్టణ ప్రాంతాలను అభివృద్ధి చేసే విధంగా ఉండాలి.

**10. పెట్టుబడి వ్యూహాలు - Investment Criteria**



Scanned by TapScanner

❖ ఆర్థికాభివృద్ధిలో పెట్టుబడుల కేటాయింపు అనేది అత్యంత ప్రాధాన్యత గల సమస్య. ప్రధానంగా పెట్టుబడులు ఏ రంగంలో చేయాలి, ఏ వస్తువులు ఉత్పత్తి చేయాలి, ఎవరికోసం ఉత్పత్తి చేయాలి అనే విధానాలు ఆర్థికాభివృద్ధిని నిర్ణయిస్తాయి. పెట్టుబడుల కేటాయింపు అనేది స్వల్ప, దీర్ఘకాలపు మధ్య, ఉత్పత్తి, వినియోగ రంగాల మధ్య, శ్రామిక, మూలధన రంగాల మధ్య సమతుల్యం ఉండేలా చూడడంద్వారా ఆర్థికాభివృద్ధికి సరైన పెట్టుబడి వ్యూహం ఎంపిక చేసుకోవాలని వివిధ ఆర్థిక వేత్తలు తెలిపారు.

## పెట్టుబడి వ్యూహాలు

**1. ఉత్పత్తి మూలధన నిష్పత్తి సూత్రం(Capital Output Ratio):**

❖ నార్మన్ బుకానన్, ఎ.జె. పొలాక్‌లు అభివృద్ధి చేశారు. UDC లు ఒక అధనపు వస్తుత్పత్తి (ఉపాంత ఉత్పత్తి) కోసం చేయాల్సిన అధనపు మూలధనం (ఉపాంత మూలధనం) విలువ అతి తక్కువగా ఉన్న రంగాలలో పెట్టుబడులు చేయాలని ఈ సూత్రం తెలుపుము.

**2 సాంఘిక ఉపాంత ఉత్పాదకత సూత్రం (Social Marginal Productivity):**

❖ ఈ సూత్రాన్ని "చెనరీ" ప్రతిపాదించాడు. దీని ప్రకారం ఒక యూనిట్ పెట్టుబడి వల్ల మొత్తం ఆర్థిక వ్యవస్థకు వచ్చి లాభాన్ని వ్యయాల్ని దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి చేయాలని తెలిపారు. ఈ విధంగా వచ్చే మిగులుకు సమాజ లాభాలు (V) నుండి సమాజ వ్యయాలు (C) తీసివేయగా వచ్చే మిగులుకు ప్రాజెక్టుపై మూలధనం (K) కు మధ్య గల నిష్పత్తిని సాంఘిక ఉపాంత ఉత్పాదకత అంటారు. దీన్ని ఈక్రింది విధంగా తెలపవచ్చు.

$$SMP = \frac{V - C}{K}$$

**3. పున:పెట్టుబడి రేటు (Re Investment Criteria) :**

❖ లెబాన్‌స్టెయిన్, గ్యాలెన్సన్ అనే ఆర్థిక వేత్తలు ప్రతిపాదించారు. వీరి ప్రకారం తలసరి ఉత్పత్తి నుండి వేతనాలు తరుగుదల తీసివేయగా వచ్చేదాన్ని మూలధనం విలువతో భాగిస్తే వచ్చేదాన్ని పునఃపెట్టుబడి విభాజ్యం అంటారు. ఈ రేటు ఎక్కువగా ఉన్న రంగాలలో అత్యధిక పెట్టుబడులు చేయాలని తెలిపారు.

**4. గరిష్ఠ సామాజిక శ్రేయస్సు సిద్ధాంతం (Maximum Social Welfare):**

❖ O.H. ఎక్ స్టెయిన్ అనే ఆర్థికవేత్త తెలిపెను. దీని ప్రకారం సమాజ శ్రేయస్సు గరిష్ఠం చేసే రంగాల్లో పెట్టుబడులు పెంచాలని తెలిపెను. ఇతని ప్రకారం ప్రాజెక్టు ప్రత్యక్ష ప్రస్తుత పెట్టుబడి వినియోగ వస్తుత్పత్తుల ప్రవాహం విలువ మరియు వాటి పున:పెట్టుబడి విలువ సమానం అయ్యేట్లు పెట్టుబడులు కేటాయించాలని పేర్కొన్నాడు.

**5. కాలశ్రేణి పెట్టుబడి కేటాయింపు(Time Series Investment Criteria):**

❖ దీన్ని A.K. సేన్ తెలిపాడు. దీని ప్రకారం ప్రణాళికా కాలంలో ఏ ప్రాజెక్టు వల్ల ఎక్కువ వినియోగ వస్తువులు ఉత్పత్తి అయ్యేరంగాలకు పెట్టుబడులు పెంచాలని తెలుపుతుంది. స్వల్ప, దీర్ఘకాలంలో శ్రమ, మూలధన సాంద్రత పెట్టుబడుల ఉత్పత్తులు, హెచ్చు తగ్గులు ఏ కాలంలో సమానం అయ్యే అవకాశం ఉందో ఆ ప్రాజెక్టులు, రంగాలు ఎంపిక చేసుకోవాలని తెలిపెను.

**11. ఆదాయ - వ్యయ విశ్లేషణ (Cost - Benefit Analysis):**

❖ ప్రాజెక్టుల మూల్యాంకనంలో అత్యంత శాస్త్రీయ, ఉపయోగకర పద్ధతి ఆదాయ, వ్యయ విశ్లేషణ. ఆదాయ వ్యయం ఏ విధంగా ఉంటే ప్రజాక్షేమం పెరుగునో తెలుపును. ప్రణాళికా విభాగానికి సరైన నిర్ణయాలు తీసుకొనుటకు, గరిష్ఠ వనరుల కేటాయింపుకు, ప్రాజెక్టుల మధ్య ఆదాయ వ్యయాల మధ్య తేడా ఎక్కువగా ఉండేలా నిర్ణయాలు చేయుటకు ఆదాయ వ్యయాల విశ్లేషణ ఉపయోగపడుతుంది.

❖ ఆదాయ వ్యయాల విశ్లేషణ ప్రాజెక్టుకు అయ్యే వ్యయాల్నిమించి రాబడులు వచ్చే స్థితిని తెలుపును. తద్వారా నికర సంక్షేమ లాభం పెంపుకు దోహదం చేయును.

❖ నికర సంక్షేమ లాభం (Net Social Benefit - NSB) = లాభాలు - వ్యయాలు ద్వారా తెలుసుకోవచ్చు.

(NSB = Benefits - Costs)

**12. వ్యాపారం - సహాయం (Trade And Aid):**

❖ అంతర్జాతీయ వ్యాపారం, సహాయం ద్వారా విదేశీ మారక ద్రవ్యం పొందుతాము. ఇవి బహిర్గత వనరులు. అంతర్జాతీయ వ్యాపారం దేశాల ఆర్థికాభివృద్ధి పెంచును. నవ్య సాంప్రదాయవాదులు అంతర్జాతీయ వ్యాపారాన్ని ఆర్థికాభివృద్ధి చోదక శక్తిగా భావించారు.

❖ అంతర్జాతీయ వ్యాపారం ప్రత్యేకీకరణ వల్ల సమకూరే లాభాలు అభివృద్ధి చెందుతున్న దేశాలకన్నా అభివృద్ధి చెందిన దేశాలకు ఎక్కువగా ఉంటాయి. అంతర్జాతీయలో వ్యాపారం అనేక లాభాలు ఉన్నాయి.

**ఆర్థికాభివృద్ధిలో అంతర్జాతీయ వ్యాపార పాత్ర :**

1. మార్కెట్ల విస్తరణ
2. ఉపాధి ఉత్పత్తి పెరుగుదల
3. అంతర్గత, బహిర్గత ఆదాలు పెరుగును
4. ప్రాథమిక వస్తువుల ఎగుమతి, మూలధన వస్తువుల దిగుమతి



Scanned by TapScanner

5. ఏకస్వామ్యాల నిరోధం
6. మూలధనం, సాంకేతిక పరిజ్ఞానం దిగుమతి
7. శ్రామిక, యాజమాన్య, నిర్వహణ నైపుణ్యాల వృద్ధి
8. నవకల్పనల ద్వారా ఆర్థికాభివృద్ధికి దోహదం చేయును.

**సహాయం (AID) పాత్ర :**

❖ విదేశీ సహాయం అనేది ఆంక్షలతో కూడి, తిరిగి చెల్లించే సమయంలో భారంగా మారుతుంది. అంతర్జాతీయ దేశాలు రాజకీయ జోక్యంను ఈ సహాయం ద్వారా పెంచుకుంటాయి. వచ్చిన విదేశీ మారకం వీటి చెల్లింపుకు సరిపోవును. కాబట్టి ప్రారంభంలో AID తీసుకున్నా తర్వాత ట్రేడ్ ద్వారా ఎగుమతులు పెంచుకోవటమే లక్ష్యంగా ఉండాలి. ఈ దేశాల్లోని విదేశీ మారక, సాంకేతిక అంతరాన్ని పూరించును.

**AID - రూపాలు :** విదేశీ AID అనేది ఈక్రింది రూపాల్లో ఉంటుంది.

1) వినియోగ వస్తువులు
2) రుణాలు, గ్రాంట్లు
3) ప్రత్యక్ష పెట్టుబడులు
4) సాంకేతిక సహాయం
5) విద్యాభివృద్ధి
6) ప్రత్యేక సేవలు
7) వర్తకం

**ద్వి అంతర నమూనా (Two Gap Model of Aid):**

❖ దీన్ని "చినరీ" ప్రతిపాదించెను. UDC ల్లో పొదుపు పెట్టుబడుల అంతరం పూరించుటకు లోటు బడ్జెట్ అనుసరించును. వీటిలో ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువ. కాబట్టి విదేశా మారక నిల్వల అంతరం ఏర్పడును. దీనినే ద్వి అంతర నమూనా అంటారు. దీనిలో ఉండే పొదుపులు, విదేశీ మారక ద్రవ్యం అంతరాల తగ్గింపుకు విదేశీ సహాయం ఉపయోగం అని తెలిపెను.

**ప్రపంచీ కరణ (Globalisation):**

❖ ఎలాంటి ప్రభుత్వ అడ్డంకులు లేకుండా వస్తుసేవలు, సాంకేతిక రంగం, మూలధనం, శ్రామికులు, మానవ మూలధనం ప్రపంచ దేశాల మధ్య ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో జరగటంను ప్రపంచీకరణ అంటారు. ఇది 4 కొలమానాలు కలిగి ఉంటుంది.

1) ప్రపంచ దేశాల మధ్య వస్తు సేవల వ్యాపారంలో అడ్డంకులు తగ్గించుకోవటం
2) ప్రపంచదేశాల మధ్య మూలధనం స్వేచ్ఛగా ప్రవహించుట.
3) ప్రపంచ దేశాల మధ్య సాంకేతిక పరిజ్ఞానం స్వేచ్ఛగా ప్రవహించుట
4) ప్రపంచ దేశాల మధ్య శ్రామికులు ఆంక్షలు లేకుండా గమన శీలత ఉండటం

**ప్రపంచీ కరణ - నిబంధనలు:**

1. వ్యాపారంలో స్వేచ్ఛ
2. అవస్థాపనా సదుపాయాలు
3. ప్రభుత్వ ప్రోత్సాహం
4. మానవ, సాంకేతిక వనరుల లభ్యత
5. పోటితత్వం
6. నైపుణ్యవంతమైన శిక్షణ అందుబాటులో ఉండాలి.

**13. ఆర్థికాభివృద్ధిలో ద్రవ్య, కోశ విధానాల పాత్ర :**

❖ అభివృద్ధి చెందుతన్న దేశాలలలో ద్రవ్యకోశ విధానాలు ఆర్థికాభివృద్ధి సాధనకు దోహదం చేస్తాయి. వీటి సక్రమ అమలు వల్ల దేశంలో ద్రవ్య, కోశ విధానాల్లో సుస్థిరత సాధించవచ్చు. అభివృద్ధి చెందుతన్న దేశాలలో ఈ రెండు విధానాలు అత్యవసరంగా చెప్పవచ్చు. ఈ విధానాలు ఈక్రింది ప్రభావాలు ఉంటాయి.

**ద్రవ్య విధానం:**

❖ అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ద్రవ్య విధానం ఆర్థిక వృద్ధిరేటును ద్రవ్యోల్బణం నివారించడం, విదేశీమారక నిల్వలలో సమతుల్యం ద్వారా ముఖ్యపాత్ర పోషిస్తుందని చెప్పవచ్చు.

❖ ద్రవ్యవిధాన ప్రధాన ఉద్దేశ్యం ధరల స్థిరీకరణ మరియు పరపతి నియంత్రణ అనేది మారకరేటు స్థిరీకరణకు, విదేశీ చెల్లింపుల సమతుల్యంకు, ఆర్థికాభివృద్ధికి దారి తీయును. ఇది RBI నిర్వహణలో జరుగును.

**ద్రవ్య విధానం పాత్ర**

1. ద్రవ్యోల్బణ ఒత్తిడి నివారణ
2. గుణాత్మక నియంత్రణ చర్యలు
3. ధర స్థిరత్వం సాధన
4. BOP లోటు సర్దుబాటు
5. వడ్డీ రేట్ల స్థిరీకరణ
6. ఆర్థిక, విత్త సంస్థల ప్రోత్సాహం
7. రుణ నిర్వహణ

**కోశ విధానం - పాత్ర -**

❖ కోశ విధానం కూడా ఆర్థికాభివృద్ధిలో కీలకమైన పాత్ర పోషించెను. ముఖ్యంగా కోశ విధానం ప్రభుత్వ ఆధీనంలో



Scanned by TapScanner

అమలు జరుగుతుంది. కోశ విధానంలో రుణాలు, వ్యయాలు, రాబడులు మొదలైన అంశాల ద్వారా ఆర్థికాభివృద్ధికి అవసరం అయ్యే చర్యలు తీసుకుంటుంది.

❖ ఈక్రింది అంశాల్లో కోశ విధానం ద్వారా అభివృద్ధి జరుగును.

1. పెట్టుబడుల రేటు పెంపు
2. సామాజిక రంగాల్లో అభిలాషణీయ పెట్టుబడులు పెంచుట
3. ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెంచుట
4. అంతర్జాతీయ స్థిరత్వంకు అనుగుణంగా దేశ స్థిరత్వంను కొనసాగించుట
5. ద్రవ్యోల్బణ నివారణ
6. జాతీయాదాయం పెంపు, పంపిణీ

**నీతి అయోగ్ NITI AAYOG**

ప్రస్తుతఅంతర్జాతీయ పరిస్థితులలో అభివృద్ధిలో దూసుకెళ్లడానికి భారత్‌కు మంచి అవకాశాలున్నాయి. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే దేశ బలాలను తగిన విధంగా ఉపయోగించకునేలా సాంప్రదాయ ప్రణాళికా స్థాయిలో ఒక నూతన సంస్థ ఏర్పాటు చేయాలని సి.యంల సమావేశంలో ప్రధాని అన్న మాటలివి. బ్రిటీష్ వలస వాద పాలన వలన చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి అభివృద్ధి పథాన నడవడానికి స్వాతంత్ర్యనంతరం భారత్ ప్రణాళికా విభాగాన్ని ప్రారంభించింది. అప్పటి USSR అమలు చేసిన ప్రణాళికల స్ఫూర్తితో పంచవర్ష ప్రణాళికా విధానాన్ని ప్రారంభించి. 65 సం॥రాల సుదీర్ఘ చరిత్ర ఉన్న ప్రణాళికలు అభిలషణీయ స్థాయిలో సత్ఫలితాలను ఇవ్వలేక పోవడంతో దాని స్థానంలో ఏర్పాటు చేయబడిన నూతన సంస్థ పరివర్తన భారత్ కోసం జాతీయ సంస్థ National Institution of Tranforming for India (NITI) కు సంక్షిప్త రూపమే నీతి అయోగ్. ప్రణాళిక సంఘం స్థానంలో దీన్ని ఏర్పాటు చేస్తున్నట్లు 2015, జనవరి 1న భారతప్రభుత్వం ప్రకటించింది.

| అధ్యక్షుడు | ప్రధానమంత్రి |
|---|---|
| పాలకమండలి | అన్ని రాష్ట్రాల సి.యంలు, గవర్నర్‌లు, కేంద్రపాలిత ప్రాంతాలు లెఫ్టినెంట్ గవర్నర్‌లు |
| ప్రాంతీయ మండలి | 2 లేదా 3 రాష్ట్రాలను ఒక ప్రాంతీయ కౌన్సిల్‌గా ఏర్పాటు. కొన్ని రాష్ట్రాలకు, లేదా ఒక ప్రాంత నిర్దిష్ట అంశాలను ఇవి చూస్తాయి. |
| ప్రత్యేక ఆహ్వానితులు | వివిధ రంగాలకు చెందిన నిపుణులను ప్రత్యేక ఆహ్వానితులుగా తీసుకుంటారు. వీరిని ప్రధాని నామినేట్ చేస్తారు (మొత్తం 3) |
| పూర్తికాల సభ్యులు | 5 మంది ఉంటారు. |
| పాక్షిక కాల సంభ్యులు | వీరు ఇద్దరుంటారు. వీరిని ప్రముఖ విశ్వవిద్యాలయ పరిశోధనా సంస్థ నుండి రొటేషన్ ప్రాతిపదికన నియమిస్తారు. |
| ఎక్స్ అఫిషియో సభ్యులు | నలుగురు ఉంటారు. వీరి పదవీరీత్యా కేంద్రమంత్రులై ఉంటారు. |
| ఉపాధ్యక్షుడు | ఇతనిని ప్రధాని నియమిస్తారు |
| ముఖ్య కార్యనిర్వాహణ అధికారి (CEO) | ఇతనిని ప్రధాని నామినేట్ చేస్తారు. |



Scanned by TapScanner

నీతి ఆయోగ్ - ప్రస్తుత సభ్యులు

అధ్యక్షుడు - మోడీ (PM)

ఉపాధ్యాక్షుడు - అరవింద్ పనగారియా (ఆర్థికవేత్త)

New CEO of నీతి ఆయోగ్ - అమితాబ్ కాంత్

పూర్తికాల సభ్యులు -1. వివేక్ దేబ్‌రాయ్ (ఆర్థికవేత్త)
2. డా॥వి.కె. సారస్వత్ (DRDO మాజీ డైరెక్టర్ జనరల్

పదవిరీత్యా సభ్యులు -1. రాజ్‌నాథ్‌సింగ్ (కేంద్ర)హోంశాఖ మంత్రి
2. అరుణ్‌జైట్లీ (కేంద్ర) ఆర్థికశాఖామంత్రి
3. సురేష్‌ప్రభు(కేంద్ర)రైల్వేశాఖామంత్రి
4. రాధామోహన్‌సింగ్(కేంద్ర) వ్యవసాయ శాఖామంత్రి

ప్రత్యేక ఆహ్వానితులు - 1. నితిన్‌గడ్కరీ (కేంద్ర) గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి
2. థావర్ చంద్ గెహ్లోట్ (కేంద్ర) సామాజిక న్యాయం, సాధికారతా శాఖామంత్రి)
3. స్మృతి ఇరానీ (కేంద్ర) మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రి)

### మానవాభివృద్ధి నివేదిక

❖ మానవాభివృద్ధి సూచికను ఐక్యరాజ్య సమితికి చెందిన UNDP వారు 1990 నుండి HDI (Human Development Index) ను రూపొందింది. ప్రపంచ దేశాల్లోని మానవాభివృద్ధి స్థితి గతులను తెలిపే నివేదికను ప్రతి సంవత్సరం రూపొందిస్తున్నారు.

❖ దీనిని 1990లో మహబూబ్-ఉల్-హాక్ HDI ని రూపొందించాడు. తద్వారా ఈ సూచిక ప్రమాణ స్థాయిగా నిలిచింది. దేశంలో నిజమైన వనరులైన మానవ సంపద వృద్ధియే ఆర్థికాభివృద్ధి ముఖ్యలక్ష్యంగా చెప్పవచ్చు. అభివృద్ధి ముఖ్యంగా ఆదాయం, ఆరోగ్యం, అక్షరాస్యత స్థాయిలో వారి అభివృద్ధిని కొలిచే ప్రధాన సాధనయే మానవ అభివృద్ధి సూచికగా చెప్పవచ్చు.

• మహబూబ్-ఉల్-హాక్ ప్రకారం "ప్రజల ఎంపిక సామర్థ్యాన్ని విస్తృతం చేయుటయే కాకుండా ప్రజా శ్రేయస్సు పెంచే క్రమమే మానవాభివృద్ధి" అని తెలిపెను. HDI పరిధి విస్తరిస్తూ నిరంతరం మార్పులు చేస్తూ దాని పరిధి విస్తరిస్తున్నారు. తర్వాతి కాలంలో మానవాభివృద్ధికి సంబంధించిన ఇతర సూచీలు అభివృద్ధి చేశారు. వాటిలో ముఖ్యంగా GDI-1995, GEM-1995, HPI-I ను 1997, HPI-II ను 1998 లో అభివృద్ధి చేశారు.

**HDI లో తీసుకునే అంశాలు**

1. ఆయుర్దాయం - Life Expectancy Index - LEI
2. అక్షరాస్యత - Educational Attaiment Index - EAI
3. వాస్తవిక తలసరి ఆదాయం (PPP$)-Standard of living index - SLI పై మూడు అంశాలకు సమానభారితం ఉంటుంది.

❖ పై అంశాలను బట్టి $HDI=\frac{1}{3}(LEI+EAI+SLI)$ ద్వారా గణిస్తారు.

❖ HDI గణనకు కనిష్ఠ గరిష్ఠ విలువలు - దీనిలో 2010 తర్వాత నూతన మార్పులు చేశారు.

దానిని ఈక్రింద చూడవచ్చు.

| సూచికలు | కనిష్ఠం | గరిష్ఠం |
|---|---|---|
| 1. ఆయుర్దాయం | 20 | 83.2 |
| 2. అక్షరాస్యత | | |
| a) Expected year of schooling | 0 | 20.6 |
| b) Mean year of schooling | 0 | 13.2 |
| 3. వాస్తవిక తలసరి ఆదాయం (PPP$) లో | 163 | 1,08,211 |

పై విధంగా ప్రతి అంశానికి గరిష్ఠ కనిష్ఠ విలువలు ఉంటాయి. ఈ అంశాలను సూచీగణకు ఈక్రింది సూత్రం ద్వారా లెక్కిస్తారు.

$$\text{అంశ సూచి} = \frac{\text{వాస్తవ విలువ - కనిష్ఠ విలువ}}{\text{గరిష్ఠ విలువ - కనిష్ఠ విలువ}}$$

పై అంశ సూచి ద్వారా వచ్చిన విలువ (0-1) మధ్య ఉంటుంది. తద్వారా దేశాలను అధిక ఆదాయ దేశాలు, మధ్యస్థ, అల్పాహాయ దేశాలుగా వర్గీకరిస్తారు.

**మానవాభివృద్ధి సూచిక-2015:**

UNOకి చెందిన UNDP HDI - 2015 నివేదికను విడుదల చేసింది. ప్రపంచంలోని 188 దేశాల జాబితాలో భారత్ 130వ స్థానంలో నిలిచింది. గతేడాది (2014) కంటే భారత ర్యాంకింగ్ 5 స్థానాలు మెరుగైంది. మానవాభివృద్ధి, వని మధ్య ఉన్న సంబంధాన్ని ఈ నివేదిక పరిశీలించింది.



Scanned by TapScanner

ఈ నివేదిక ఇతర ముఖ్యాంశాలు.

- 2014 జాబితాలో 135వ స్థానంలో ఉన్న భారత్ 130వ స్థానంలో నిలిచింది.
- ఈ జాబితాలో భారత్ మధ్యస్థాయి మానవాభివృద్ధి విభాగంలో నిలిచింది. దేశ HDI విలువ 0.609గా నిలిచింది.
- మన పొరుగుదేశాలు బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లు ఈ జాబితాలో 142, 147వ స్థానాలలో ఉన్నాయి.
- భారతీయుని సగటు ఆయుర్థాయం (Life Expectency) 67.6 సం॥రాల (గతేడాది) నుండి 68 ఏళ్లకు పెరిగింది.
- స్థూల జాతీయాదాయపు తలసరి ఆదాయం 5180 డాలర్ల నుంచి 5497 డాలర్లకు చేరింది.
- భారత్‌లో పిల్లల సగటు విద్యాకాలం - 2011 నుంచి 11.7 సం॥రాలుగానే ఉంది. యువత సంగటు విద్యాకాలం 2010 నుంచి 5.4 సం॥రాలుగానే ఉంది.
- భారత్‌లో వయోజన మహిళల్లో కనీసం మాధ్యమిక విద్యాస్థాయికి చేరుకున్నవారు 27%. పురుషుల్లో ఇది 56.6%గా ఉంది.
- లైంగిక అసమానత విషయంలో (GII) భారత్ విలువ 0.563గా నిలిచింది. ఈ విభాగంలోని 155 దేశాల జాబితాలో 130వ స్థానంలో నిలిచింది.
- భారత్‌లో 22.93 మాత్రమే పార్లమెంటరీ స్థానాల్లో మహిళలున్నారు.
- భారత్‌లో ప్రతిలక్ష జననాల్లో 190 మంది మహిళలు గర్భసంబంధిత కారణాలతో మరణిస్తున్నారు.

| టాప్-10 దేశాలు |
|---|
| 1. నార్వే |
| 2. ఆస్ట్రేలియా |
| 3. స్విట్జర్లాండ్ |
| 4. డెన్మార్క్ |
| 5. నెదర్లాండ్ |
| 6. జర్మనీ |
| 7. ఐర్లాండ్ |
| 8. అమెరికా |
| 9. కెనడా |
| 10. న్యూజిలాండ్ |

| చిట్టచివరి 5 దేశాలు |
|---|
| 184. బురుండి |
| 185. చాద్ |
| 186. ఎరిటేరియా |
| 187. సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ |
| 188. నైజర్ |

| BRICS దేశాలు - వాటి ర్యాంకులు |
|---|
| 50 - రష్యా |
| 75 - బ్రెజిల్ |
| 90 - చైనా |
| 116-దక్షిణాఫ్రికా |
| 130-భారత్ |

**HDI- 2014:**

- జూలై 24, 2014 సం॥న UNDP టోక్యోలో HDI 2014 నివేదికను విడుదల చేసింది.
- మొత్తం 187 దేశాలలో భారత్ 135వ స్థానంలో ఉంది.
- GII (127), GDI (132) వ స్థానంలో భారత్ ఉంది
- నార్వే, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్ మరియు అమెరికా వరుస మొదటి 5 స్థానాల్లో ఉన్నాయి.
- సైరాలియోన్, చాద్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ ది కాంగో మరియు నైగర్ చివరి 5 స్థానాలలో ఉన్నాయి.
- దీని ప్రకారం $ 1.25 కూడా ఖర్చు చేయని ప్రజలు 1.2 బిలియన్ ఉన్నారని పేర్కొంది.
- మన పొరుగు దేశాలయిన శ్రీలంక (73), భూటాన్(136), బంగ్లాదేశ్(142), నేపాల్(145), పాకిస్థాన్ (146), మయన్మార్ (150)వ స్థానాలలో ఉన్నాయి.
- BRICS దేశాలయిన రష్యా (57), బ్రెజిల్ (79), చైనా (91), దక్షిణాఫ్రికా (118), ఇండియా (135)వ స్థానంలో ఉన్నాయి.

| HDI<br>ఇండియా-ర్యాంకులు |
|---|
| 2012 - 135 |
| 2013 - 136 |
| 2014 - 135 |
| 2015 - 130 |

**పర్యావరణ అర్థశాస్త్రం(Environmental Economics)**

ఇది అర్థశాస్త్రంలో నూతన విభాగం. పర్యావరణంపై మానవ కార్యకలాపాల ప్రభావం, పర్యావరణ వనరులను ఏ విధంగా నిర్వహించాలని, మానవుడు పర్యావరణంలో ఎందుకు మరియు ఎలా అంతర సంబంధాన్ని కల్గి ఉండాలనే మొ॥గు అంశాల అధ్యయనమే పర్యావరణ అర్థశాస్త్రం.

పర్యావరణంనకు, ఆర్థిక వ్యవస్థకు మధ్య పరస్పర సంబంధముంటుంది. పర్యావరణం, ఆర్థిక వ్యవస్థకు అవసరమైన ముడి సరుకులను సరఫరా చేస్తుంది. పర్యావరణమందించే వనరులన్నింటిని పర్యావరణ వస్తువులుగా చెప్పుకోవచ్చు. ఇవి సమిష్టి ప్రజావస్తువులు, ఇతరుల నుంచి ఎలాంటి పోటీ లేకుండా నష్టం కలుగకుండా వ్యక్తులందరూ ఏకకాలంలో ఈ సమిష్టి ప్రజా



Scanned by TapScanner

వస్తువులను వినియోగించుకోవచ్చు. ఆర్థిక వ్యవస్థ నుంచి ఉత్పన్నమయ్యే వ్యర్థ పదార్థాలను పర్యావరణం తనలో విలీనం చేసుకుంటుంది.

1. పర్యావరణ వనరుల వర్గీకరణ: పునరుత్పత్తి చేయగల వనరులు, పునరుత్పత్తికి వీలులేని వనరులని రెండు విధాలుగా ఈ వనరులను వర్గీకరించవచ్చు.

1) పునరుత్పాదన చేయగల వనరులు (Renewable Natural resources): ఈ వర్గంలో ఎన్నో వైవిధ్యభరితమైన వనరులన్నాయి. జంతుజాలం, మొక్కలు, పశుసంపద మొ॥నవి వీటిని కొంతకాలంలో తిరిగి పునరుత్పత్తి చేయగల్గిన వనరులుగా చెప్పుకోవచ్చు.

2) పునరుత్పత్తి చేయలేని వనరులు(Non-Renewable Natural Resoruces): వీటిని తిరిగి ఉత్పత్తి చేయలేం. శిలాజ ఇంధనాలయిన బొగ్గు, పెట్రోలియం లాంటివి వాడుకతో తరిగిపోతాయి. యురేనియం, థోరియం, అల్యూమినియం, ఇనుపఖనిజాలు మొ॥నవి విరివిగా లభ్యమవుతున్నప్పటికీ వీటి లభ్యతకు కూడా పరిమితి ఉంది.

2. సుస్థిరవ్యవసాయం (Sustainable Agriculture): క్రిమి సంహారక, సస్యరక్షణ మందులను విచక్షణతో తక్కువగా ఉపయోగించడం, సేంద్రీయ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడం, బిందు, తుంపర సేద్య పద్ధతులను ప్రోత్సహించడం, స్థానికంగా రుతువుల వారీగా లభించే కూరగాయల పెంపకం, వాడకాన్ని ప్రోత్సహించడం ఇవన్నీ ఈ వ్యవసాయ లక్షణాలుగా చెప్పుకోవచ్చు.

3. <u>Green GDP</u>: పర్యావరణ నష్టానికి GDPని సర్దుబాటు చేస్తే దానిని GDP అంటారు.

4. <u>హరిత సూచీ (Green Index)</u>: ప్రపంచ బ్యాంక్ హరితసూచీ (GI) అను సూచికను అభివృద్ధి చేసింది. ఇందులో 3 అంశాలను పరిశీలిస్తారు.

1) ఉత్పత్తి చేయబడిన ఆస్థులు (Physical Assets)

2) సహజ వనరులు (Natural resources)

3) మానవ వనరులు (Human Resources)

<u>**పిగూ పర్యావరణ పన్ను (Pigovian Tax)**</u> : 20వ శతాబ్దం మొదట్లో A.C .పిగు అనే ఆర్థికవేత్త వాతావరణాన్ని కలుషితం చేసే వారిపై పన్ను విధించాలని సూచించాడు. కలుషితం చేయటం లేదా వాతావరణాన్ని దెబ్బతీయడమనేది ఖరీదయిన వ్యవహారంగా ఉండాలని పిగూ సూచించాడు. దీన్నే పిగూవియన్ పన్ను అని అంటారు.

6. **కుజ్‌నెట్స్ పర్యావరణ రేఖ:** కుజ్‌నెట్స్ ఈ రేఖ ద్వారా తలసరిఆదాయంలో పెరుగుదల, పర్యావరణ క్షయం మధ్య సంబంధాన్ని సూచించెను. ఆర్థికాభివృద్ధి ప్రాథమిక దశలలో ఉత్పత్తి వినియోగానికి మూలధన కల్పనకు ప్రజలు ప్రాధాన్యతనిస్తూ పర్యావరణ అంశాలను పట్టించుకోరు. ఆర్థిక అసమానతలు, పేదరికం, పర్యావరణ సంతులనానికి కృషి చేసే పరిస్థితులు లేకపోవడం పర్యావరణ క్షీణతకు కారణాలుగా కుజ్‌నెట్స్ పేర్కొనెను.

7. **పర్యావరణ సిద్ధాంతాలు:**

i) **బౌల్డింగ్ భావనలు:** ఆర్థిక వ్యవస్థకు మరియు పర్యావరణానికి మధ్య గల సంబంధాన్ని ప్రపంచానికి తెలియజెప్పిన వ్యక్తులలో K.E. బౌల్డింగ్ (1966) ముఖ్యమయిన వాడు. ప్రఖ్యాతిగాంచిన Economics of the coming spaceship Earth అనే వ్యాసంలో మానవ జాతి వనరుల కొరత సమస్యనేది సాపేక్ష కొరత కాని, నిరపేక్ష కొరతకు చెందినదనెను. గతంలో భూమిపై వనరులు విస్తృతంగా అందరికీ అందుబాటులో ఉండేవని భవిష్యత్‌లో భూమి, దానిలో వనరులు కొద్ది మందికే పరిమితమవుతాయని పేర్కొనెను. ఇక్కడే బౌల్డింగ్ పర్యావరణ అర్థశాస్త్రానికి బలమైన పునాది వేసెను.

ii) **చిన్నదే అందం - ఇ.ఎఫ్. షూమేకర్:** (Small is Beautiful) ఇతను బ్రిటన్ అర్థశాస్త్రవేత్త, "చిన్నదే-అందం. అర్థశాస్త్రాన్ని ఆ విధంగా ప్రజలు భావించడం" అనే పుస్తకాన్ని 1973లో ప్రచురితమైనది. ఇతను గాంధీజీ, బుద్ధుని భావాలతో అమితంగా ప్రభావితమయినాడు. ఇతను **బుద్ధిష్ట్ ఎకానిమిష్ట్ (Buddist Economist)** అనే గ్రంథాన్ని రచించాడు. బౌద్ధమత ఆర్థిక సిద్ధాంతాలాధారంగా చిన్నతరహా పరిశ్రమలు తక్కువ వనరులను ఉపయోగించుకుంటూ అధిక ఉత్పత్తులను, ఉత్పాదికతను సాధిస్తాయనెను. కావున పేదదేశాలన్నీ భారీపరిశ్రమలకంటే, చిన్న పరిశ్రమలకే అధిక ప్రాధాన్యతనివ్వాలని పేర్కొన్నాడు. షూమేకర్ ప్రకారం సంప్రదాయ అర్థశాస్త్రం ననుసరించి జరిగే ఆర్థిక కార్యకలాపాల వల్ల పర్యావరణంపై, సమాజంపై చెడు



Scanned by TapScanner

ప్రభావం పడుతుందని ఈ సమస్యల పరిష్కారాలకోసమే షూమేకర్ కొన్ని సూచనలివ్వడం జరిగింది.

1) సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలకు ప్రాముఖ్యమివ్వడం

2) మధ్యస్థ సాంకేతిక విజ్ఞానం

3) ఉత్పత్తి ప్రక్రియలో స్థానిక వనరుల వాడకం

4) పర్యావరణంను కాపాడుకోవడం అందరి బాధ్యత

**iii) సామాన్యుల దురవస్థ (దుర్ఘటన) (Tragedy of Commons):** దీన్ని గారెట్ హార్డిన్ ప్రతిపాదించాడు. వ్యక్తులకు యాజమాన్య సామర్థ్యం లేకపోవడమే సామాన్యుల దురవస్థకు కారణమని హార్డిన్ తెలిపారు.

**iv) జప్తిలా సిద్ధాంతం (Entropy Law):** ఆచార్య అలెన్ & R.V. ఐరెన్ ప్రతిపాదించెను. ఈ సిద్ధాంతం వస్తువులను, ప్రకృతి వనరులను వ్యర్థ పదార్థాలుగా మార్చటంను వివరించును. పదార్థాలను, శక్తిని ఏ స్థాయి దాకా ఉపయోగించుచున్నారో ఈ సిద్ధాంతం వివరించెను.

**v) హోట్లింగ్ సూత్రం (1931):** పునరుత్పత్తి కాని వనరులను ఏవిధంగా, ఎంతవరకు ఉపయోగించవచ్చు అనేది ఈ సూత్రం పేర్కొనెను. ఈ సూత్రం ప్రకారం వెలికితీయు వనరుల ధరలలో పెరుగుదల రేటు దాని భవిష్యత్ డిస్కౌంట్ రేటుతో సమానంగా ఉండును. ఎప్పుడైతే వెలికితీసే వ్యయం '0'గా నుండునో వెలికి తీసే వనరుల ధర, భూమి మీద లభించే ధరకు సమానంగా ఉండును. దీన్నే **హోట్లింగ్ సూత్రం** అందురు.

**vi) రొనాల్డ్ కోస్ సిద్ధాంతం:** ఈయన పర్యావరణంపై చేసిన పరిశోధనకు గానూ 1991లో అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. ఇతని సిద్ధాంతం వ్యయ రహితమైన బేరమాడటం అనేది కాలుష్యాన్ని ఉత్పత్తి చేసే వారికి, ఆ కాలుష్యాన్ని అనుభవించే వారికి మధ్య ఉండవలెనని పేర్కొన్నది.

**vii) స్థిర స్థాయి- అర్థశాస్త్రం (Steady State Economy):** దీన్ని హెర్మన్ డాలీ ప్రతిపాదించాడు. డాలీ అమలు చేయగల సూత్రాలను (Dally Operational Principles) ప్రతిపాదించి ఈ సూత్రాలను గనక దేశాలు పాటిస్తే అవి కొనసాగించగల అభివృద్ధివైపుకు వెళ్ళగలవని డాలీ పేర్కొన్నాడు. ఆయన 4 ప్రధాన సూత్రాలను వివరించాడు అవి :

1) జనాభాను ఒక స్థాయి లేదా అభిలషణీయ స్థాయికి తీసుకెళ్ళవలెను. పునరుత్పత్తి చేయగల్గిన వనరులలో ప్రతిస్థాపన చేసేటంత వరకూ పునరుత్పత్తి చేయలేని వనరులను ఉపయోగించుకోవలెను మొ॥నవి.

**కొనసాగించగల అభివృద్ధి భావనలు:**

⇨ కొనసాగించగల అభివృద్ధి నియమాలను రాల్ఫ్ ఉడ్ పర్యావరణవేత్త Making it happenఅనే గ్రంథంలో వివరించాడు.

**పర్యావరణ ఆడిట్:**

భారత పర్యావరణ మంత్రిత్వశాఖ ఈ ఆడిట్‌ను ప్రతిపాదించింది. దేశంలో ఎవరైనా నీటికి లేదా గాలికి సంబంధించి లేదా అపాయకరమైన వస్తు వ్యాపారంలో ఉన్నట్లయితే Hazardous నియమాలు 1989 ప్రకారం ఈ ఆడిట్ నివేదికను రాష్ట్ర బోర్డులకు ప్రతి సం॥రం మే 15లోపు సమర్పించవలెను. పర్యావరణ కాలుష్య నివారణకు ఏ చర్యలు తీసుకున్నారో ఈ నివేదికలో పొందుపరచవలెను.

**(Ecomark):**

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ వారిచే జారీ చేయబడుతుంది. పర్యావరణంపై అతి తక్కువ ప్రభావం చూపే వస్తువులకు ఈ గుర్తును కేటాయిస్తారు. దీన్ని 1991 నుండి ప్రారంభించడం జరిగింది. Ecomark గల వస్తువులను పర్యావరణ అనుకూలత ఉత్పత్తులుగా చెప్పుకోవచ్చును.

⇨ **పర్యావరణ చట్టాలు:** భారతప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ వివిధ రకాల చట్టాలను రూపొందించింది. ఈ చట్టాల ప్రధాన లక్ష్యాలు క్రిందివిధంగా ఉన్నాయి. అవి సహజ వనరులను కాపాడటం, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటం, కాలుష్య దుష్ప్రభావాల నుండి అన్ని రకాల జీవరాసులను పరిరక్షించడం అందులో ముఖ్యమయినవి.

1) నీటి కాలుష్య నివారణా, నియంత్రణా చట్టం - 1974

2) వాయుకాలుష్య నివారణ, నియంత్రణా చట్టం - 1981

3) పర్యావరణ (రక్షణ) చట్టం - 1986

4) ధ్వని కాలుష్య (నియంత్రణ, నిర్వహణ) నిబంధనలు -2000

5) వన్యప్రాణుల సంరక్షణా చట్టం - 1972

6) అడవుల సంరక్షణ చట్టం - 1980

⇨ **పర్యావరణ పరిరక్షణ (Environmental Protection):**



Scanned by TapScanner

పర్యావరణ క్షీణత మానవ మనుగడకు ప్రమాదాన్ని తెస్తుంది. 4 పద్ధతుల ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు.

- ⇨ కాలుష్యాన్ని నియంత్రించమని ప్రజలకు నైతికోద్బోధ చేయటం
- ⇨ ఉత్పత్తి దారులపై నియంత్రణలు ప్రవేశపెట్టడం
- ⇨ కాలుష్యనివారణ యంత్రాలకు సబ్సిడీ ఇవ్వడం.
- ⇨ అడవుల పునర్నిర్మాణం, పెంపకం మొ॥న చర్యల ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధించవచ్చు.

**ప్రపంచ పర్యావరణసమస్యలు:**

1. **గ్లోబల్ వార్మింగ్:** దీనినే భూగోళం వేడెక్కుట అందురు. పర్యావరణ పతనాన్ని సూచించేపదమే గ్లోబల్‌వార్మింగ్. అడవుల క్షయం, అధిక పారిశ్రామికీకరణం వలన మిథేన్, క్లోరోఫ్లోరోకార్బన్, $CO_2$ మొ॥గు వాయువుల పరిమాణం వాతావరణంలో అధికమై ప్రపంచ వాతావరణం వేడెక్కెను. దీనివల్ల ధృవప్రాంతాలలోని మంచుకరిగి నదులలోను, సముద్రాలలోనూ నీటిమట్టం అధికమై వరదలు, ఉప్పెనలు వచ్చే ప్రమాదముంది. ఆమ్లవర్షాల (Acidrain) కు అవకాశముంది.

2. **హరితగృహ ప్రభావం (Greenhous effect):** గ్లోబల్ వార్మింగ్ యొక్క ఫలితమే హరితగృహ ప్రభావం. హరిత గృహవాయువులు జీవావరణం-భూ ఆవరణంపై చూపే ప్రభావాన్ని హరితగృహ ప్రభావం అంటారు.

3. **ఓజోన్ పొర క్షీణత:** భూగోళం చుట్టూ భూమి యొక్క ఉపరితలం నుండి 25 కి.మీ. ఎత్తు వరకు సూక్ష్మ ప్రమాణాలతో ఆవరించి వున్న నీలి వాయు పొరను ఓజోన్ అంటారు. సూర్యుని రేడియేషన్ వల్ల వచ్చే అతినీలలోహిత కిరణాలను అడ్డుకొని భూమి మీద మానవ జీవనానికి అవసరమైన శక్తిని ప్రసాదించే రక్షణ కవచం ఓజోన్‌మీదపొర. ఈ పొరకు CFC, మిథేన్ వాయువుల వల్ల నష్టం వాటిల్లుతుంది.

⇨ పర్యావరణంలో ఉన్న బహిర్గత అంశాలను ఖచ్చితంగా, ముఖ్యంగా **కంటిన్‌జెంట్ వాల్యూయేషన్ పద్ధతి**(CVM), దర్శవవ్యయపద్ధతి (TCM) మరియు హెడోనిక్ ధర పద్ధతుల ద్వారా అంచనా వేసి తద్వారా ప్రైవేట్ సంస్థలు కాని ప్రభుత్వం కానీ నిర్ణయాలు తీసుకున్నట్లయితే కొనసాగించగల అభివృద్ధికి చేరుకోగలమనేది వాస్తవం.

⇨ CVM అనేది పర్యావరణ అర్థశాస్త్రంలో మార్కెట్ వైఫల్యాలను (Marked Failure) అధ్యయనానికి ఉపయోగిస్తారు.

⇨ **గాలి నాణ్యత సూచీ (Air Quality Index) - AQI :**

ఈ సూచీ PM మోదీ ఏప్రిల్ 6, 2015వ తేదీన ప్రారంభించడం జరిగింది. దీనిద్వారా గాలి యొక్క నాణ్యతను, సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందజేయడానికి ఒక వ్యవస్థను దేశంలోని ప్రధాన 10 నగరాలలో ఏర్పాటు చేశారు. ఈ ఇండెక్స్‌ను కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (CPCB) అభివృద్ధి చేసెను - ఈ సూచికలోని అంశాలు 8. అవి

1) Particulate Matter - 2.5 (PM) (కణరూపం)
2) PM. 10
3) Nitrogen Oxides
4) Sulphur Dioxide
5) Ozone
6) Carbon Monoxide
7) Ammonid
8) Lead

⇨ **Easy of Doing Business report - 2015:**

ఈ రిపోర్ట్‌ను world bank (2015) 2014, Oct 29 వ తేదీన విడుదల చేసింది. మొత్తం 189 దేశాలలో 142వ స్థానంలో భారత్ ఉండడం జరిగింది సింగపూర్, న్యూజిలాండ్, హాంకాంగ్, డెన్మార్క్ దక్షిణ కొరియా, అమెరికా మరియు బ్రిటన్ మొదటి స్థానాలలో ఉండడం జరిగింది. పాకిస్థాన్ (128), భూటాన్ (125), మాల్దీవులు (126), నేపాల్ (208) స్థానాలలో (బ్రిక్ దేశాలయిన దక్షిణాఫ్రికా (43), రష్యా(62), చైనా(90), బ్రెజిల్ (120), ఇండియా(142) స్థానాలలో ఉన్నాయి.

**2016-Report (2015, Oct data released) :** మొత్తం 189 దేశాలలో భారత్ గతేడాది కంటే 12 స్థానాలు మెరుగుపర్చుకొని 130వ స్థానంలో నిలిచింది. చైనా(84), పాకిస్థాన్(138)వ స్థానంలో ఉండడం జరిగింది.

**నోట్:** దేశంలో పారిశ్రామిక రంగానికి దాని అభివృద్ధికి ప్రభుత్వం ఎలా కృషిచేస్తుంది. ఎలాంటి అవస్థాపన సౌకర్యాలను కల్పిస్తున్నదనే విషయంపై ఈ రిపోర్ట్ ద్వారా World Bank అధ్యయనం చేస్తుంది.



Scanned by TapScanner

# వృద్ధి - అభివృద్ధి మరికొన్ని ముఖ్యాంశాలు

## 1) రోస్టో సిద్ధాంతం

**(Rostow Stages of Economic Growth)**

ఒక దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధిని దశలవారీగా విభజించి విశ్లేషించవచ్చని రోస్టో ప్రతిపాదించాడు. The stages of Economic Growth "A Non-communist Manifasto" అనే గ్రంథంలో తెలియజేయబడింది. ఇందులో ఒక ముఖ్య ప్రతిపాదనేంటంటే ఆర్థింకగా వెనకబడిన దేశాలు ఖచ్చితంగా దశలవారీగా వృద్ధి చెందుతూ, ఆర్థికవృద్ధిచెందిన దేశాలుగా పరిణామం చెందుతాయి. ఈ పరిణామాన్ని 5 దశలుగా విభజించాడు. అవి :

I. సాంప్రదాయ సమాజం (Traditional Society)

II. ప్లవనదశకు ముందు స్థితులు (Pre-take off Stage)

III. ప్లవన దశ (Take-off Stage)

IV. పరిపక్వత స్థితివైపు పయనం (Drive to Maturity)

V. విస్తృత వినియోగదశ (Age of Mass Consumption)

### I. సాంప్రదాయ సమాజం (Traditional Society)

న్యూటన్‌కు పూర్వం గల వ్యవస్థను సాంప్రదాయ సమాజమంటారు. దీన్నే Pre-Industrial Stage అంటారు. పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడటం, భూస్వామ్య యుగ లక్షణాలు, అల్ప అక్షరాస్యత, అల్ప సాంకేతిక పరిజ్ఞానం, ఈ దశ లక్షణాలు

### II. ప్లవనదశకు ముందు స్థితులు (Pre-take off Stage)

ఆర్థిక వ్యవస్థ భవిష్యత్ కాలంలో ఎక్కువ వృద్ధిని సాధించుటకు ఏయే పరిస్థితులు అవసరమగునో అవి అన్నియు ఈ దశలో ఏర్పడతాయి. ఇవి Period of Transition ను తెలియజేస్తుంది.

⇒ వ్యవసాయరంగ ప్రాధాన్యం తగ్గి, పారిశ్రామిక రంగ ప్రాధాన్యత గల వ్యవస్థగా మారుతుంది.

⇒ మూలధన పెట్టుబడి రేటులో పెరుగుదల జనాభా పెరుగుదల రేటు ఎక్కువగా ఉంటుంది.

⇒ ఉత్పత్తి పద్ధతుల్లో సాంకేతిక విజ్ఞానం ఉపయోగించబడుతుంది.

⇒ ప్రజల ఆలోచన విధానంలో మార్పు వస్తుంది. నష్టభయాన్ని భరించు సమర్థత గల ఉద్యమదారు వర్గం సమాజంలో ఉద్భవిస్తుంది.

### III. ప్లవన దశ (Take-off Stage)

ఒక ఆర్థికవ్యవస్థ పరిణామంలో ఈ దశ చాలా ముఖ్యమైనది. ఈ దశను ఆర్థికవ్యవస్థలో వచ్చు ఒక విప్లవాత్మక మార్పుగా చెప్పొచ్చు. ఈ దశ ప్రారంభంను ప్రభావితం చేయు వివిధ అంశాలు.

ఎ) దేశ రాజకీయ వ్యవస్థలో, సాంకేతిక పరిజ్ఞానంలో విప్లవాత్మక మార్పులు

బి)నవకల్పనలలో, అంతర్జాతీయ పరిస్థితులలో వచ్చు మార్గాలు

ఈ మార్పులకు ప్రతిస్పందనగా వచ్చు ఉద్దీపనమే ప్లవనదశగా చెప్పుకోవచ్చు. ఒక ఆర్థిక వ్యవస్థ ప్లవనదశకు చేరుకున్నట్లు చెప్పబడిన స్థితులు ఈ క్రింది విధంగా ఉంటాయి.

⇒ జాతీయాదాయంలో పెట్టుబడిశాతం 5 నుంచి 10% కి పెరుగుట.

⇒ వస్తూత్పత్తి రంగంలో చెప్పుకోదగ్గ వృద్ధిరేటు వచ్చుట.

⇒ పారిశ్రామికీకరణ వేగవంతమవుతుంది.

⇒ వ్యవసాయరంగంలో ఉత్పత్తి పెరుగుదల

⇒ విదేశీరంగంలో వచ్చు మార్పులను ఆధునికి రంగాలు, అనుకూలంగా వినియోగిస్తూ విస్తరించుట

⇒ రొస్టో Great watershed in the life of modern societies అని దీనిని వర్ణించెను.

**నోట్ :**

ఇండియా, చైనాలు ఈ దశను 1952, 1957లో చేరుకున్నాయి.

### IV. పరిపక్వత స్థితివైపు పయనం (Drive to Maturity)

ఈ దశను "స్వయం సమృద్ధి సాధించిన దశ" (Self sustained growth) అని అంటారు. పారిశ్రామికీకరణ వేగంగా సాధింపబడి, పట్టణీకరణ, శాస్త్ర సాంకేతిక ప్రగతి కార్మికుల నిజవేతనంలో పెరుగుదల మొదలైన అంశాలను గుర్తించవచ్చు. వస్తుసేవల ఉత్పత్తి మరింత అధికమై ఎగుమతులు వేగంగా పెరుగుతాయి.

### V. విస్తృత వినియోగదశ (Age of Mass Consumption)

పూర్తిగా అభివృద్ధి చెందిన దేశాలు ఈ దశలో ఉంటాయి. సంక్షేమం, సాంఘీక భద్రత, లింగ వివక్షత తగ్గింపు, అధిక ఉత్పాదకత, పరిపూర్ణ ఉద్యోగిత, జీవన ప్రమాణాలు మెరుగుపడుట మొదలైనవి ఈ దశ లక్షణాలు. U.S.A (1920), U.K. (1980) లో ఈ దశకు చేరుకొనెను.



Scanned by TapScanner

2) Fei-Ranis సిద్ధాంతం

ఆర్థర్ లూయిస్ ప్రతిపాదించిన అపరిమిత శ్రామిక సప్లయ్ సిద్ధాంతాన్ని Fei-Ranis మెరుగులుదిద్ది ఒక కొత్త సిద్ధాంతంగా Fei-Ranis ప్రతిపాదించాడు. వ్యవసాయరంగంలో ఉపాంత ఉత్పాదకత తగ్గకుండా శ్రామికులను వివిధ దశలుగా పారిశ్రామిక రంగాలకు తరలించి వృద్ధిని సాధించవచ్చుని Fei-Ranis తన సిద్ధాంతం ద్వారా విశ్లేషణాత్మకంగా వివరించడం జరిగింది.

3) నర్క్సే సిద్ధాంతం - ప్రచ్ఛన్న నిరుద్యోగిత

ఏదైనా ఒక రంగంలో అవసరమైన వ్యక్తుల కంటే ఎక్కువ మంది వ్యక్తులు పనిచేస్తే వారిని ప్రచ్ఛన్న నిరుద్యోగులంటారు. అనగా వారి ఉపాంత ఉత్పత్తి శూన్యం. ప్రచ్ఛన్న నిరుద్యోగులను నిజ పొదుపుగా (Potential Saving) ఉపయోగించి మూలధన కల్పనకు దోహదపడేలా చేయవచ్చని నర్క్సే పేర్కొనెను. జీవనాధార రంగంలోని మిగులు శ్రామికులను, ఇరిగేషన్, ఫ్యాక్టరీలు, డ్రైనేజ్, రోడ్లు, రైల్వే వంటి ప్రాజెక్టులలో తరలించి నట్లయితే మూలధనకల్పనకు దోహదపడడం జరుగుతుందని నర్క్సే వివరించాడు. నర్క్సే యొక్క ఈ భావనను తర్వాత సి.యన్.వకిల్ & బ్రహ్మనందా విశ్లేషణాత్మకంగా వివరించడం జరిగింది.

4) ద్వంద్వత్వం (Dualism)

ద్వంద్వత్వమనగా ఒక పక్క ఆధునికి యంత్ర పరికరాలలో నడిచే పారిశ్రామిక, వాణిజ్య పరిశ్రమలు, వ్యవసాయరంగం మరో ప్రక్క సంప్రదాయ పద్ధతిలో నడిచే చేతి వృత్తుల జీవనాధార వ్యవసాయ రంగంలో అవలంభించే పాత ఉత్పత్తి పద్ధతులు కలిసి ఉన్న ఆర్థికవ్యవస్థగా చెప్పొచ్చు. వివిధ రకాల ద్వంద్వత్వంలను మనం ఆధునిక ప్రపంచంలో చూడవచ్చు. అందులో ముఖ్యమయినవి :

ఎ) సామాజికపరమైన ద్వంద్వత్వం (Social Dualism)

దీన్ని డచ్ దేశస్థుడయిన జె.హెచ్.బొకె 1942 లో ప్రతిపాదించాడు. సామాజిక అంశాల ఆధారంగా రూపొందించాడు. విదేశీయుల నుండి దిగుమతి చేసికొనిన అనగా విదేశానుకరణకు గురి అయిన సాంఘీక వ్యవస్థ ఒకవైపు, దేశీయ సాంఘీక వ్యవస్థ మరియొక వైపు ఉండడాన్ని "సాంఘీక వైవిధ్యం" అంటారు. తూర్పు-పశ్చిమ దేశాల వైషమ్యాల మూలంగా ద్వంద్వత్వ మేర్పడింది.

బి) సాంకేతికమైన ద్వంద్వత్వం (Technological Dualism)

బెంజిమన్ హిగ్గిన్స్ పేర్కొన్నాడు. సాంకేతికపరమైన కారకాల ఆధారంగా ప్రత్యామ్నాయ ద్వంద్వ ఆర్థికవృద్ధి నమూనాను రూపొందించాడు.

సి) విత్త ద్వంద్వత్వం (Financial Dualism)

ప్రొ.మింట్ విత్త ద్వంద్వత్తం గూర్చి పేర్కొన్నాడు. ద్రవ్య మార్కెట్‌లో గల సంఘటిత, అసంఘటిత వ్యవస్థ కలయిక అభివృద్ధి చెందుతూ ఉండడాన్ని విత్త ద్వంద్వత్వమంటారు.

డి) ఆర్థిక ద్వంద్వత్వం (Economic Dualism)

ఒకేసారి అభివృద్ధి చెందిన మరియు వెనుకబడిన లక్షణాలు ఆర్థికవ్యవస్థలో కనబడును.


ఇవే కాకుండా వివిధ రకాలయిన ద్వంద్వత్వాలుండడం జరిగింది. అందులో ప్రవర్తనా పరమైన ద్వంద్వత్వం, ఆర్థిక ద్వంద్వత్వం, పర్యావరణద్వంద్వత్వం అనేవి ముఖ్యమైనవి.

5) ఆధునిక ఆర్థికవృద్ధి (Modern Economic Growth)

ఆధునిక ఆర్థిక వృద్ధి అను గ్రంథాన్ని సైమన్ కుజ్‌నెట్స్ (Siman Kuznet) రచించాడు. ఈ భావన అభివృద్ధి చెందిన దేశాలకు సంబంధించినది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వస్తు సేవల ఉత్పత్తిలో పెరుగుదల, సాంకేతికపరమైన, వ్యవస్థాపరమైన మార్పులు దీని లక్షణాలు.

6) (తిరగవేసిన-U. పరికల్పన) (Inverted-U.Hypothesis (Kuznets)

GDP/GNP అనుభవాలను పూర్తిస్థాయిలో అభివృద్ధిపర్చిన ఆర్థికవేత్త సైమన్ కుజ్‌నెట్స్. ఇతని సిద్ధాంతంను తిరగవేసిన U పరికల్పన సిద్ధాంతం అంటారు.




⇒ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో అసమానతలు తక్కువ, పారిశ్రామిక ప్రగతి పెరిగేకొలది ప్రారంభంలో అసమానతలు అధికమవుతాయి. ఈ దశలలో ప్రభుత్వ జోక్యం చేసుకోవడంలో అసమానతలు తర్వాత తగ్గి సంక్షేమ భావన వైపు దేశం మారుతుంది. ఈ దశను ఆర్థికాభివృద్ధితో పోల్చవచ్చు.

7) రాబిన్‌సన్ వృద్ధి నమూనా (స్వర్ణయుగ భావన)

ఉత్తర కేన్సియన్ల శాఖలో శ్రీమతి జోన్ రాబిన్‌సన్‌కు విశిష్ట స్థానం కలదు. సంప్రదాయువాదుల విలువ పంపిణీ సిద్ధాంతాన్ని, కీన్స్ పెట్టుబడి ఆదాయ సిద్ధాంతంతో సమన్వయం చేసి "పంపిణీ, వృద్ధి"ల మధ్య గల ద్వైపాక్షిక సంబంధాన్ని స్పష్టంగా వివరించింది. లాభాలు, మూలధన సంచయనం పరస్పరం ఏ విధంగా ఆధారపడి ఉంటాయో ఆమె వృద్ధి నమూనా



Scanned by TapScanner

వివరిస్తుంది. స్వర్ణయుగం సంపూర్ణోద్యోగితను కల్గి ఉండి ఒడుదుడుకులు లేని ద్రవ్యోల్బణ రహితంగా సమతౌల్య క్రమవృద్ధితో కొనసాగేటువంటి స్థితిగా మనం చెప్పుకోవచ్చును.

⇒ హారడ్ యొక్క gw, gn లను రాబిన్సన్ కాంక్షించిన (Desired) సంభావ్య (Potential) వృద్ధిరేట్లుగా పేర్కొంది.

⇒ gw=gn అయినప్పుడు సంపూర్ణోద్యోగిత గల సమతుల్య క్రమవృద్ధి అంటే ఆమె ప్రకారం స్వర్ణయుగం (Golden Age) సమకూరుతుంది.

⇒ gn>gw - పెరుగుతున్న నిరుద్యోగితతో కూడిన కుంటుపడుతున్న స్వర్ణయుగం (Limping Golden age) మొదలవుతుంది.

⇒ సంపూర్ణ ఉద్యోగిత స్థితిలో gn కన్నా gw అధికంగా (Gw>Gn) ఉన్నప్పుడు శ్రామికుల అధిక డిమాండ్, ద్రవ్యోల్బణ ప్రమాదానికి అంటే ద్రవ్య వేతనాల, ధరల పెరుగుదలకు దారి తీయవచ్చు. విత్తపరమైన ఇబ్బందులు, వడ్డీరేటు పెరుగుదల వల్ల gw తగ్గి gn కు సమానం కావచ్చు.

⇒ నిరుద్యోగిత స్థితి ఉన్నప్పటికినీ పెరుగుతున్న మూలధన సంచయనం వల్ల ధరలు పెరిగినప్పుడు, శ్రామికులు వాస్తవ వేతన తగ్గింపును అంగీకరించినప్పుడు, కావలసిన మూలధన సంచయనం రేటుకు అవరోధం కలిగి బాస్టర్డ్ (Bastard) స్వర్ణ యుగం ఏర్పడుతుంది.

⇒ ప్రారంభంలో మౌళిక మూలధన సామాగ్రి అతి స్వల్పంగా లేదా చాలా ఎక్కువగా ఉన్నప్పుడు క్రమక్రమంగా పెరుగుతున్న లేదా దిగజారుతున్న (Accelerating or Decelerating) వృద్ధి రేట్లు సంభవిస్తాయి. వీటిని ప్లాటినం యుగాలంటారు. (Platinum Golden Age)

⇒ జనాభా వృద్ధి రేటులో మార్పు, మూలధన వృద్ధి రేటులో మార్పు సమానమయిన $\left(\frac{\Delta N}{N}=\frac{\Delta K}{K}\right)$ స్థితిని **"స్వర్ణభావన"** అని కూడా అనవచ్చని రాబిన్సన్ పేర్కొంది.

## 8) కాల్డార్ వృద్ధి నమూనా

కాల్డార్ తన వృద్ధి నమూనాలో "సాంకేతిక ప్రగతి, మూలధనం పెరుగుదల, అర్థికవ్యవస్థలో వృద్ధి, పంపిణీల వాటాల మధ్య గల పరస్పర సంబంధాలను చక్కగా వివరించాడు. వృద్ధి సాంకేతిక విశ్లేషణలో కొత్త ధోరణులను ప్రవేశపెట్టెను. ఈ వృద్ధి, పంపిణీ నమూనాలో పొదుపు ఫలం, పెట్టుబడి ఫలం, సాంకేతిక ప్రగతి ఫలం అనే 3 అంతర్భాగాలు ఉంటాయి. మూలధన వృద్ధి, సాంకేతిక ప్రగతి ఏకకాలంలో సాధింపబడతాయని కాల్డార్ పేర్కొనెను. Stylised facts అనే గ్రంథాన్ని రచించెను.

## 9) సాంకేతిక ప్రగతి – హిక్స్, హారడ్

ఉత్పత్తి స్థాయిని, నాణ్యతను, వాటాలను, లాభం రేటును ప్రభావితం చేసే అతి ముఖ్యమయిన ఉత్పత్తి కారకం సాంకేతిక ప్రగతి. ప్రగతి అంటే అభివృద్ధి, పెరగడం, వికసించడమని అర్థం. సాంకేతిక ప్రగతి వలన ఉత్పత్తి వ్యయాలు తగ్గుతాయి. అధిక ఉత్పత్తిని అదే స్థాయి ఉత్పాదకాల ద్వారా సాధ్యం చేయవచ్చు లేదా ఉత్పాదకాలను తగ్గించి అంటే ఉత్పత్తిని సాధించవచ్చు. కొన్ని సందర్భాలలో వ్యయాలు తగ్గవు, ఉత్పత్తి పెరగదు కాని వస్తువుల మన్నికతనం, నాణ్యత మెరుగవుతాయి. వీటి ద్వారా సాంకేతిక ప్రగతి ఉనికిని గుర్తించవచ్చు. ఈ సాంకేతిక ప్రగతి 3 రకాలుగా పేర్కొంటారు.

1) తటస్థ సాంకేతిక ప్రగతి (Neutral Technical Progress)

2) మూలధనాన్ని ఆదా చేసే లేదా శ్రమను ఉపయోగించే సాంకేతిక ప్రగతి(Capital Saving or Labour Using)

3) శ్రమను ఆదా చేసే లేదా మూలధనాన్ని ఉపయోగించే సాంకేతిక ప్రగతి (Labour Saving or Capital Using)

తటస్థ సాంకేతిక ప్రగతి జరిగినప్పుడు పక్షపాతం లేకుండా శ్రమ, మూలధనం మార్పు లేకుండా లేదా రెండింటినీ ఒకే అనుపాతం ప్రకారం తగ్గించి ఉత్పత్తి జరుగుతుంది. హిక్స్, హారడ్‌లు తటస్థ సాంకేతిక ప్రగతి (Neutral Technical Progress) నిర్వహించడానికి గల ప్రాతిపదికలు వేరువేరుగా ఉంటాయి.

### హిక్స్, సాంకేతిక ప్రగతి :

హిక్స్ విశ్లేషణలో తలసరి శ్రామిక మూలధనాన్ని (K/L) స్థిరంగా ఉంచి, సాంకేతిక ప్రగతి జరిపిన పిదప మూలధన ఉత్పాదకత : శ్రామిక ఉత్పాదకత నిష్పత్తిలోని (MPK:MPL) మార్పును తులనం చేసి, సాంకేతిక ప్రగతి స్వభావాన్ని తెలుసుకుంటారు.

⇒ K/L తో సాంకేతిక ప్రగతి నిష్పత్తి స్థిరంగా ఉన్నచో (MPK:MPL = MPK/MPL) దాన్ని హిక్స్ తటస్థ సాంకేతిక ప్రగతిగా భావిస్తాడు.

⇒ ఒకవేళ సాంకేతిక ప్రగతి జరిపిన పిదప MPK/MPL నిష్పత్తి పెరిగినచో దాన్ని శ్రమ ఆదా లేదా మూలధనం ఎక్కువగా వాడే ప్రగతిగా పేర్కొంటారు.

⇒ శ్రమను ఉపయోగించే లేదా మూలధనాన్ని ఆదా చేసే ప్రగతి జరిగినప్పుడు స్థిర K/L తో MPK/MPL తగ్గుతుంది. దీనికి కారణం MPL లోని పెరుగుదల, MPK లోని పెరుగుదల కన్న అధికం.

⇒ హిక్స్ సాంకేతిక ప్రగతిని సాపేక్ష వాటాలు, K,L ల సాపేక్ష ఉత్పత్తి వ్యాకోచత్వాల ద్వారా కూడా వివరించాడు.



Scanned by TapScanner

**హరడ్ సాంకేతిక ప్రగతి :**

ఇతను సాంకేతిక ప్రగతి యొక్క దీర్ఘకాలిక ప్రభావం గూర్చి తెలిపాడు. హరడ్ క్రమవృద్ధికి సంబంధించిన దీర్ఘకాలిక సమతుల్య స్థితిని దృష్టిలో పెట్టుకొని దాయ్ హరడ్ తటస్థ సాంకేతిక ప్రగతిని విశ్లేషించాడు. హరడ్ విశ్లేషణలో లాభం రేటు (r) స్థిరంగా ఉన్నప్పుడు సాంకేతిక ప్రగతి వలన మూలధన గుణకం (K/O) లేదా దాని వ్యుత్క్రమం తలసరి మూలధన ఉత్పత్తి (K/O) ఏ విధంగా మారిందో పోల్చబడుతుంది. అతని తటస్థ సాంకేతిక ప్రగతిలో, స్థిర లాభం రేటు వద్ద O:K = O/K నిష్పత్తి మారకుండా స్థిరంగా ఉంటుంది. O/K స్థిరంగా ఉండాలంటే అన్ని అంచెలలో అంటే వస్తూత్పత్తికి సంబంధించిన వెనక స్థాయిలు / అంచెలు / దశలలో, అందరి శ్రామికుల ఉత్పాదకత సమానంగా పెరగాలి. O/K నిష్పత్తి స్థిరంగా ఉన్నప్పుడు O/K , O/L నిష్పత్తులలోని మార్పులు సమానం.

⇒ తటస్థ సాంకేతిక ప్రగతి – ఈ ప్రగతి జరిగినప్పుడు ఇవ్వబడిన లాభం రేటు వద్ద O/K స్థిరంగా ఉంటుంది. O/K స్థిరంగా ఉండాలంటే K/L లోని పెరుగుదల శాతం, O/L లోని పెరుగుదల శాతం రెండూ సమానం. ఇవి సమానంగా ఉండటం వల్ల సాపేక్ష వేతన, లాభాల వాటాలు మారవు

$$\frac{W}{Y} = \frac{Pr}{Y}.$$

⇒ మూలధనాన్ని వాడే సాంకేతిక ప్రగతి – లాభం రేటు వద్ద O/K క్షీణిస్తుంది. దీనికి కారణం O/L వృద్ధి కన్న K/L వృద్ధి అధికంగా ఉంటుంది. O/K నిష్పత్తి తగ్గడం వల్ల లాభాలు వాటా సాపేక్షంగా పెరిగి, వేతనాల వాటా తగ్గుతుంది.

⇒ శ్రమను వాడే సాంకేతిక ప్రగతి – స్థిర లాభం రేటు వద్ద O/K నిష్పత్తి పెరుగుతుంది లేదా K/O నిష్పత్తి తగ్గుతుంది. O/L పెరుగుదల తీక్షణంగా, K/L పెరుగుదల మందకొడిగా జరగడమే దీనికి కారణం. పర్యవసానంగా లాభాల వాటా సాపేక్షంగా తగ్గి, వేతనాల వాటా మొత్తం ఆదాయంలో (W/Y) పెరుగుతుంది.

**హిక్స్, హరడ్‌ల సాంకేతిక ప్రగతి వివరణల సారూప్యత, భేదాలు :**

**సారూప్యత :**

⇒ ఉత్పత్తి ఫలంపై అన్ని బిందువులు స్థిర ఉత్పత్తి వ్యాకోచత్వాలను కలిగి ఉన్నచో ఇద్దరి వివరణలో సాంకేతిక ప్రగతి తటస్థంగా ఉంటుంది.

⇒ కాబ్-డగ్లస్ ఉత్పత్తి ఫలం ప్రతిస్థాపన వ్యాకోచత్వం ఏకత్వానికి సమానం.

**భేదాలు :**

⇒ హిక్స్ K/L స్థిరంగా, హరడ్ లాభం రేటును స్థిరంగా ఉంచి సాంకేతిక ప్రగతి స్వభావాన్ని గుర్తించారు.

⇒ హిక్స్ – MPK:MPL నిష్పత్తి మార్పును, నొక్కి చెప్పగా, హరడ్ లాభం రేటు మార్పుకు ప్రాముఖ్యమిచ్చారు.

## 10)ప్రెబిష్-సింగర్ సిద్ధాంతం

వీరి ప్రకారం అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య వ్యాపారంలో సాంకేతిక ప్రగతి వల్ల, అభివృద్ధి చెందిన దేశాలకు వర్తక నిబంధనలు (Terms of Trade) అనుకూలంగా ఉండెను. దీంతో అభివృద్ధి చెందుతున్న దేశాలు అంతర్జాతీయ అవకాశాలను అందిపుచ్చుకోలేక పోతున్నాయి. ప్రెబిష్ ప్రకారం గత 70 సం॥ కాలంలో ప్రాథమిక వస్తువులను ఉత్పత్తి చేయు దేశములు దిగుమతి చేసుకునే శక్తి తగ్గిపోవడమే ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. జనాభా పెరగడం, సాంకేతిక పరిజ్ఞానంలో వెనకబాటుతనమే దీనికి కారణాలుగా ప్రెబిష్ పేర్కొనడం జరిగింది. అభివృద్ధి చెందుతున్న దేశాలు వృద్ధి సాధించాలంటే "అంతర్జాతీయ పెట్టుబడులను తమ దేశ ఆర్థిక వ్యవస్థలో ఆహ్వానించుకొని వాటిని (Reinvestment) పునః పెట్టుబడి చేయాలని పేర్కొనెను. లేకపోతే Protectionist measures ఆ దేశాలు చేపట్టాలని పేర్కొనెను.

## 11)దోపిడి మరియు ఆధారపడు సిద్ధాంతం(Dependency/ Exploitation Theory of Development)

ఈ సిద్ధాంతాన్ని పాల్ బరెన్, పోర్టడో, ఎ.జి.ఫ్రాంక్, జి.పాల్‌మా, ఎస్.అమిన్‌లు అభివృద్ధి చేసెను.

## 12)Endogeneous Growth Model

దీన్ని యారో, రోమర్, లూకస్ అభివృద్ధి చేసెను. నవ్య సాంప్రదాయవాదులు వివరించిన బహిర్గత కారకాలతో కాకుండా అంతర్గత కారకాలతో దీర్ఘకాలంలో ఒక ఆర్థిక వ్యవస్థలో ఎలా వృద్ధి సాధించవచ్చో అనే విషయాన్ని వివరిస్తుంది. వివిధ ఆర్థికవేత్తలు వివిధ రకాల నమూనాలతో



Scanned by TapScanner

ఈ సిద్ధాంతం వివరించడం జరిగింది. అందులో Learning By Doing - Arrow, Learning by watching- King Robson, Learning by investment- Romer, Production of Ideas by Research - Romer, Lucas-Model "Investment in human capital" మీద ఆధారపడి వివరించారు.

**13) విస్తరణ ప్రభావ సిద్ధాంతం(Trickle down strategy)**

ఆర్థికాభివృద్ధి జరిగేటప్పుడు ఏర్పడే విస్తరణ ప్రభావాలను ఇది తెలియజేస్తుంది. ఒక అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థలో వృద్ధి ప్రక్రియ జరుగుతున్నప్పుడు ప్రారంభంలో సంపన్న వర్గాలు వృద్ధి ఫలితాలను ఎక్కువగా పొందుతారు. ఈ ఫలితాలు క్రమేపి ఆర్థికవ్యవస్థలోని ఇతర వర్గాల వారికి కూడా విస్తరిస్తాయి. దీనినే విస్తరణ ప్రభావ సిద్ధాంతం అంటారు. స్వాతంత్ర్యానంతరం మనం కూడా ఈ విధానాన్నే అవలంభించడం జరిగింది. ఈ విధానం వల్ల ఆదాయ అసమానతలు తగ్గకపోగా పెరగడం జరిగింది. అందువల్ల దీని స్థానంలో సమ్మిళిత వృద్ధి భావనను (Inclusive growth) మన దేశం అవలంభించడం జరుగుతుంది.

**14)సమ్మిళిత వృద్ధి (Inclusive growth)**

అభివృద్ధి చెందే క్రమంలో ఆర్థిక అసమానతలు వేగంగా పెరగడం జరుగుతుంది. ఆర్థిక అసమానతలను తగ్గిస్తూ సమాజంలోని అన్ని వర్గాలను అభివృద్ధి ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తూ సాధించే ప్రగతిని సమ్మిళిత వృద్ధి అందురు. సమాజంలోని ప్రతి ఒక్కరికి అభివృద్ధిలో వాటా దక్కడాన్ని సమ్మిళిత వృద్ధిగా భావించవచ్చు.

**15)పూరా (PURA )**

⇒ Providing Urban Amenities in Rural Areas (PURA) నమూనా ప్రకారం పట్టణ ప్రాంత సౌకర్యాలను, గ్రామీణ ప్రాంతాలలో సమకూర్చేందుకు దీని ద్వారా పేదరికాన్ని నిర్మూలించేందుకు ఎ.పి.జె.అబ్దుల్ కలాంగారు ఈ నమూనాను ప్రతిపాదించెను.

⇒ జనాభా బదిలీ చేయకుండా ఆర్థికాభివృద్ధిని సాధించడమే దీని లక్ష్యం.

⇒ ఉపాధికల్పన, GDP వృద్ధిరేటు అను 2 లక్ష్యాల మధ్య ఈ నమూనా సమన్వయం ఏర్పడేలా చేస్తుంది.

Scanned by TapScanner